వార్డుల్లో అవినీతి రహిత పాలన అందించాలి : వైవి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖ కీర్తిని మరింత పెంచేలా పని చేయాలని మేయర్, డిప్యూటీ మేయర్లు , కార్పొరేటర్లుకు వైసీపీ రీజనల్ కో ఆర్డినేటర్ వై వీ సుబ్బారెడ్డి దిశానిర్దేశం చేశారు. జీవి ఎంసీ కార్పొరేటర్లతో మంగళవారం ఆయన మద్దిలపాలెం పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రజలకుమరింత చేరువ చేసి ప్రజలతో మమేకమవ్వాలని హితబోధ చేశారు. అవినీతి కి తావివ్వకుండా ప్రజా సేవలో వుండాలని సూచించారు. ఎవరెవరు ఏమి చేస్తున్నారో, ఎవరి వార్డ్‌లో ఏమి జరుగుతుందో తనకు పూర్తి సమాచారం వుందని స్పష్టం చేశారు. కొంత మంది పని తీరు మెరుగుపర్చు కోవలని సూచించారు. మరో తొమ్మిది నెలల్లో సార్వత్రిక ఎన్నికలకు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో అందరూ తప్పకుండా అప్రమత్తం గా వుండాలని హెచ్చరించారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు గా నాయకులు ప్రజలకు చేరువ కావాలని అన్నారు. దేశంలో ఎక్కడా లేనన్ని సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్న ఏకైక నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. ప్రజా ప్రతినిధులుగా అందరికీ అవకాశం రాదని, పార్టీ అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా పని చేయాలన్నారు. ప్రజలతో మమేకమై మేయర్, కార్పొరేటర్లు నిత్యం వార్డుల్లో పర్యటించాలని ఆదేశించారు. విశాఖ నగరానికి అనేక అనుకూలతలు ఉన్నాయని, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన అనేక మంది ఉన్నారని, గొప్పనగరంగా మార్చే బాధ్యత కార్పొరేటర్ల మీద ఉందని చెప్పారు. కాబోయే రాజధాని నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకుఅందరూ చిత్తశుద్ధి తో కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు, ఎమ్మెల్యే లు ముత్తం శెట్టి శ్రీనివాస్, తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్ కుమార్, నెడ్ క్యాప్ ఛైర్మన్ కేకే రాజు, మేయర్ హరి వెంకట కుమారి, అక్కరమాని వెంకటరావ్, డిప్యూటీ మేయర్లు జియ్యని శ్రీధర్, కట్టమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ పాటు వైకాపా కార్పొరేటర్లు పాల్గొన్నారు.

సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లు ఎంతో ఉపయుక్తం : స్టాలిన్

విశాలాంధ్ర - గాజువాక : సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లు విద్యార్థులకు, యువతకు ఎంతో ఉప యుక్తమని జీవీఎంసీ సీపీఐ ఫ్లోర్ లీడర్, 72 వ వార్డు కార్పొరేటర్ ఏ.జె.స్టాలిన్ అన్నారు. గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ మంగళవారం నుండి జూన్ 5వ తేదీ వరకు సమ్మర్ కోచింగ్ క్యాంప్ లను నిర్వహిస్తున్నది .72 వ వార్డు పరిధి అమరావతి పార్క్‌లో మంగళవారం కార్పొరేటర్ స్టాలిన్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవీఎంసీ ప్రతిష్టాత్మకంగా సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లను నిర్వ హిస్తున్నదని అన్నారు. ఈ క్యాంప్ లు విద్యార్థులకు, యువతకు ఎంతో ఉపయోగకరమన్నారు. యువతను క్రీడాకారులుగా తీర్చి దిద్దేందుకు జీవి ఎంసి కృషి చేస్తున్న దని అన్నారు. యువత , విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అల్పాహారం అందచేశారు. ఇంకా ఈ కార్యక్రమం లో ఏపిడి.రాము , ఎస్.ఓ వనజ, స్థానిక పెద్దలు రమేష్ నాయుడు, బలివాడ సత్యారావు , జి.ఆనంద్, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

రాఘవేంద్ర స్కూల్ లో....

72 వ వార్డు పరిధి శ్రీనగర్ లోని రాఘవేంద్ర స్కూల్ లో వార్డు కార్పొరేటర్ ఏజె స్టాలిన్ మంగళవారం సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమ్మర్ కోచింగ్ క్యాంప్ పదిహేను రోజుల పాటు కొనసాగుతుందని అన్నారు. విద్యార్థులకు ఉపయోగ పడే కరాటే, బాక్సింగ్, కిక్ బాక్సింగ్ లలో కోచ్ లు తర్ఫీదు నిస్తారని అన్నారు .ఈ క్యాంప్ లో విద్యార్థులు పాల్గొని క్రీడా నైపుణ్యాన్ని మెరుగు పరుచు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధనుంజయ రావు, వెల్ఫేర్ సెక్రెటరీ జాకబ్ రాజ్, స్థానిక పెద్దలు జి.ఆనంద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను నిలదీసిన మాజీ సర్పంచ్ కొండలరావు

విశాలాంధ్ర - అనంతగిరి : రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షం తో బోయ వాల్మీకి వెళ్తా ఒరియాలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిన్నే అన్ని ఎందుకు ప్రజల తరఫున శాసనసభలో ప్రకటించడం లేదని సిపిఎం పార్టీ వెంకట సర్పంచ్ సివేరి కొండలరావు శాసనసభ్యులు శెట్టి పాల్గొనకు నిలదీశారు మంగళవారం వేంగడ పంచాయతీలో గడప గడపకు మన ప్రోగ్రాం లో సందర్శించిన ఎమ్మెల్యే ను చుక్క ఎదురయింది బోయ వాల్మీకు వెంతు వరియాలు 40 లక్షలు జనాభా కలిగిన అగ్రవర్ణాల కులాల గిరిజనుతులను ఎస్టీ జాబితాలో చేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు మోసం చేసేందుకు కుట్ర పందుతుందని ఎమ్మెల్యేగా మీకు సమస్య పట్టదాని ప్రశ్నించారు కడప గడపకు అభివృద్ధి ఎక్కడ అంటూ గిరిజన ప్రజలకు అన్యాయం జరుగుతూ మీరు ఎలా చూస్తూ ఊరుకుంటున్నారని దీనిపై ఎమ్మెల్యేగా మీరు ఎందుకు స్పందించడం లేదని నిలదీయడంతో కంగుతిన్న ఎమ్మెల్యే ఎట్టి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆ ఆలోచన తీసుకోదని దానికి కట్టుబడి ఉంటారని లేకుంటే తమ పదవికి రాజీనామా చేస్తానని మాటల్లో కొట్టి పారేశారు అంతేకాకుండా పంచాయతీ పరిధిలో బంధవలస గ్రామానికి మెట్టవలస గ్రామానికి తాగునీటి సౌకర్యం కల్పించాలని తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆయన కోరారు

మండలంలో నేడు విద్యుత్తు అంతరాయం

విశాలాంధ్ర - ఆనందపురం : ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జోన్ 3 పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు బుధవారం పనుల నిమిత్తం వినియోగదారులకు, మండలంలో ఈ పంచాయతీలకు పెద్దిపాలెం, పొడుగు పాలెం, చందక, గొట్టిపల్లి, కుసులవాడ, జగ్గురాజుపాలెం, జగన్నాధపురం, వెంకటాపురం బీపీ కల్లాలు ,పల్లిపేట ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు అంతరాయం కలుగు తుందని ప్రజలందరూ సహకరించవలసిందిగా ఆనందపురం ఏఈ సురేష్ కుమార్ తెలిపారు.

జనన ధృవీకరణ జారీకి ఇబ్బందులు కలుగ చేస్తే చర్యలు తప్పవు

జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : జనన ధృవీకరణ జారీకి అఫడవిట్ అడిగితె చర్యలు తప్పవని జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. జనన ధృవీకరణ జారీ సంబంధిత డిజిటల్ సహాయకులు, పంచాయతి కార్యదర్శి భాధ్యత వహించాల్సిందేనని కలక్టర్ స్పష్టం చేసారు. సోమవారం కలక్టరేట్ నుండి నిర్వహించిన మండల స్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో కలక్టర్ మాట్లాడుతూ ఆలస్యంగా జనన ధృవీకరణకు చేసిన దరఖాస్తు దారులకు జూన్ 30వ తేదీ లోగా జనన ధృవీకరణలు జారీ చేయాలని, వారికి ఎటువంటి అఫిడవిట్లు అడగరాదని, ధృవీకరణ జారీలో అలసత్వం ప్రదర్శించిన డిజిటల్ సహాయకులను ఎటువంటి విచారణ లేకుండా సర్వీస్ నుండి తొలగించటం జరుగుతుందని హెచ్చరించారు. సుమారు 12 వేల మందికి జనన ధృవీకరణలు జారీ చేయాల్సి ఉండగా, ఈ వారంలో కేవలం 220 ధృవీకరణలు మాత్రమె జారీ చేయటం పట్ల కలక్టర్ ఆగ్రహం వ్యక్తపరిచారు. పెదబయలు లో కేవలం ఐదుగురికి మాత్రమె జనన ధృవీకరణలు జారీ చేసారని, గిరిజనులకు అందించే సేవలు ఇవేనా అని కలక్టర్ సీరియస్ అయ్యారు. జూలై 12 నుండి పా పా పాఠశాలలు పునః ప్రారంభమవుతాయని ఈ లోగా పిల్లలకు ఆదార్ కూడా చేయాలని తద్వారా అమ్మ ఒడి లబ్ది అందిచాలని కలక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ పి.అంబేద్కర్, డ్వామా పిడి రమేష్ రామన్, జిల్లా పంచాయతి అధికారి కొండలరావు, డివిజనల్ పంచాయతి అధికారి వీఎస్ కుమార్, సిపిఒ ఆర్ ఎస్ పట్నాయిక్, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా అధికారి సునీల్, పిరమాల్ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ నారాయణ రెడ్డి, మండలాల నుండి ఎంపిడిఓలు, గృహ నిర్మాణ డిఇఇలు, ఎపిడిలు, ఎపిఓలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు పరిశీలన

విశాలాంధ్ర - పద్మనాభం : మండలంలో పలు గ్రామాలలో పర్యటించి జాతీయ ఉపాధి హామీ పథకం పనులు పరిశీలించిన బిజెపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్. ఆనందపురం మండలంలో పాలవలస ఎర్ర చేరువు, నేలతెరు ఈతల చేరువు, దగ్గర మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం.పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఈజీఏ వంద మంది వ్యవసాయ కూలీలతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం.కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు పని కల్పించడమే ఈ పథకం యొక్క లక్ష్యం మనీ, గ్రామీణ ప్రాంతాలు వారు,వలసలు వెళ్ళకూడదని, ఉద్దేశంతో ప్రవేశపెట్టిన పథకం అని, ఆనంద పురం మండలంలో ఈ పథకం బాగా అమలు జరుగు తుందని, వ్యవసాయ కూలీలు, గుర్తించి ఆనందపరం మండలం తో పాటు ఉచితంగా భీమిలి నియోజకవర్గంలో పలు గ్రామాల్లో వ్యవసాయ కార్మికులుకు ఈ- శ్రమ్ కార్డులు కూడ నమోదు చేయడం జరిగిందని సూచించారు.

దేవాలయ నిర్మాణానికి రూ.5000 వితరణ

విశాలాంధ్ర - వి.మాడుగుల : మాడుగుల మండలం పోతనపూడి అగ్రహారం గ్రామంలో శ్రీ పైడితల్లమ్మ గుడి నిర్మాణం కు మాడుగుల నియోజకవర్గ జనసేన నాయకులు రాయపు రెడ్డి కృష్ణ 5116/- రూపాయలు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందజేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఆర్లి సురేష్, కోరుకొండ సాంబమూర్తి (సర్పంచ్) కోరుకొండ సూరిప్పారావు, పెంటకోట రాము,మడగల వెంకటరమణ (పాల ప్రెసిడెంట్) కోరుకొండ రామనాయుడు (నీటిసంఘం ప్రెసిడెంట్) కోరుకొండ శ్రీనివాసరావు (డీలర్) వేపాడ రాజు (శ్రీ పైడితల్లమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్) వ్యాపాడ రామారావు వేపాడ శ్రీను , మెలిపాక పైడిరాజు పడాల శ్రీనివాసరావు ,కవులూరి శివ బంటు నాగరాజు, మైచర్ల జగన్నాధరావు బత్తుల అనిల్ అండ్ యూత్ మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

సముపార్జనకు వేసవి శిక్షణ శిబిరం

విశాలాంధ్ర - సింహాచలం : గ్రేటర్ విశాఖ 98వ వార్డు అడవివరం శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మంగళవారం, పాటల పోటీలు నిర్వహించారు. బి.బి.రాజేంద్ర ప్రసాద్, టి.పి.కె వర్మలు సారధ్యం జరిగాయి..ముఖ్య అతిధి గ్రంథాలయ స్థలదాత దాసరి సన్యాస శెట్టి మాట్లాడుతూ విధ్యార్ధుల క్రమ శిక్షణకు్న సముపార్జనకు వేసవి శిక్షణ శిబిరం ఎంతగానో ఉపయోగ పడు తుందన్నారు. విధ్యార్ధులకు,ఆటవిడుపు క్రీడలు ఆడించారు. లైబ్రేరియన్ ఎన్.వి నరసింహం ,ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్య క్రమంలో మోటివేటర్ గుమ్మడి కిరణ్ కాంత్, పాఠకులు, బి.సూర్యమోహన్,దీప్తి వర,అజయ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకి చాక్లెట్లు, బిస్కెట్లు, స్వీట్లు పంపిణీ చేసారు.

కమనీయంగా నిత్య కళ్యాణం

విశాలాంధ్ర - గోపాలపట్నం : దేశ, విదేశాలతో పాటు ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి ఆర్జిత సేవలు కమనీయంగా జరిగాయి. అర్చకులు, వేద పండితులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. పిదప పెరుమాళ్ ను గోవింద రాజు స్వామిగా సర్వాంగ సుందరంగా అలంకరించి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ గురుడ సేవ, నిత్య కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొన్న భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఇసుక బండ్లు స్వాధీనం

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండలంలో దార్లపూడి, చిన్నగుమ్ములూరు గ్రామాల్లో తొమ్మిది ఇసుక బండ్లు ను స్వాధీనం చేసుకున్నారు. స్థానిక తహసీల్దార్ శ్యామ్ అందించిన వివరాల ప్రకారం వరహానది నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు సమాచారం మేరకు తనిఖీ చేసి దార్లపూడి లో ఏడు, చిన్నగుమ్ములూరు లో రెండు బండ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని పశువుల మృతి

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండలం వట్టిగడ్డ గ్రామం వద్ద ఎన్ హెచ్516 ప్రధాన రహదారిపై మంగళ వారం గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో రెండు పశువులు మృతి చెందాయి, వీటిలో ఒకటి చూడు ఆవు కాగా మరొకటి దూడ, వీటి విలువ దాదాపు లక్ష రూపాయలని రైతులు కే.సత్తిబాబు, పల్లి సత్య నారాయణ విలేకరుల దగ్గర వాపోయారు, ఎన్ హెచ్ 516 రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా ఈ రహదారి పై టిప్పర వాహనాలు వేగముగా అటు ఇటు సంచరిస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు,ఎవరూ లేని సమయంలో టిప్పర్ ఢీకొని పశువులు మృతి చెంది ఉంటాయని గ్రామస్తులు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు విచారణ చేపట్టి తమకు నష్టపరిహారం అందించాలని బాధితులు కోరుతున్నారు.

ఈఎంఆర్ఎస్‌లో ఇంటర్మీడియట్ దరఖాస్తులకు ఆహ్వానం

విశాలాంధ్ర/ మారేడుమిల్లి : అల్లూరి సీతారామ జిల్లా మారేడుమిల్లి, వై రామవరం ఏకలవ్య మోడల్ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తీర్ణులైన ఆసక్తి కలిగిన ఎస్టి విద్యార్థి విద్యార్థుల నుండి 11వ తరగతిలో జాయిన్ అవుటకు దరఖాస్తులు స్వీకరించబడనని ఐటిడిఏపిఓ సూరజ్ గనూరే ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారేడుమిల్లి ఈ ఎం ఆర్ ఎస్ లో ఎంపీసీ 17, బైపిసి 11 హెచ్ఈసి 9, వై రామవరం ఎంఆర్ఎఫ్ నందు హెచ్ఈసి నాలుగు సీట్లు ఖాళీ ఉన్నాయని ఆసక్తి కలిగినటువంటి విద్యార్థిని విద్యార్థులు ఈనెల 31వ తారీకు లోపు (%www.aptwgurukulam.ap.gov.in%) నందు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని అలాగే తూర్పుగోదావరి జిల్లా కాకినాడ జిల్లా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉన్నటువంటి ఎస్టీ విద్యార్థులు అర్హులని, పదో తరగతి పరీక్షలలో వచ్చినటువంటి మార్కుల ఆధారంగా అవకాశం కల్పించడం జరుగుతుందని, సిబిఎస్‌సి విధానంలో విద్యాబోధన ఉంటుందని ఎటువంటి ప్రవేశ పరీక్ష ఫీజులు ఉండవని తెలియజేశారు.

అవగాహన సదస్సును విజయవంతం చేయండి

విశాలాంధ్ర - మల్కాపురం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పరిశ్రమలు శాఖ వారి అదేశములు మేరకు బుధవారం ఉదయం 11 గంటల ప్రాంతం లో ములగడ గ్రామం,58 వార్డ్, పరిధిలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ వారు ఆఫ్ సైట్ మొకడ్రిల్ అనగా అవగాహన సదస్సు - అమ్మోనియా లీకేజీ దానిని నియంత్రణ తీసుకోవాల్సిన చర్యలు భాగంగా నిర్వహిస్తున్న. ఈ అవగాహన సదస్సు, మరియు మొకడ్రిల్ కార్యక్రమం చేపడుతున్నట్టు కోరమండల్ పబ్లిక్ రిలేటివ్ భాగం అధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా టీడీపీ ధర్నా

విశాలాంధ్ర - పరవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విద్యుత్ విధానాలకు వ్యతిరేకంగా పరవాడ మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సబ్ స్టేషన్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు వియ్యపు చిన్న వైసిపి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఎన్నడూ లేని విధంగా ఈ నాలుగేళ్లలో అనేక సార్లు పెంచిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. నిరంతర విద్యుత్ అందించి తక్షణమే చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయుకులు రాయవరపు దేముడు, నకిరెడ్డి చిన్నా రావు, గొర్లి కనకారావు, సురాడ బంగార్రాజు, ఇందల కొండలరావు, మడక రాజునాయుడు, పైల రథాల సన్యాసిరావు, పైలా చిన్నక్కునాయుడు, బండారు సన్యాసి రావు, పైల బుజ్జి, పైల సన్యాసినాయుడు, చింత కాయల రవి, చింతకాయల ముత్యాలరావు, బండారు వీరు నాయుడు, పైల కృష్ణ,వర్రీ చంద్ర శేఖర్, గణపర్తి ఈశ్వరరావు, కారుకొండ పూర్ణ, నంబారి సూరిబాబు, మొల్లి బాలాజీ, పిల్లి శివ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ భూముల గ్రామస్తులకు ఈవో నోటీసులు

సమస్య పరిష్కరిస్తానన్న డిప్యూటీ సీఎం బూడి

విశాలాంధ్ర - కె కోటపాడు : దేవాలయ భూముల్లో నివాసం ఉన్న గ్రామస్తులకు దేవాదాయ శాఖ నుండి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తానని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు హామీ ఇచ్చారు. ఈ మండలం లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు ఆధ్వర్యంలో గ్రామస్తులు మూకుమడిగా వెళ్లి డిప్యూటీ సీఎంకు మొరపెట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీ సదానంద విజయకేశవ దేవస్థానం పరిధిలో కొన్ని వేల ఎకరాలు ఉన్నాయి ఆ భూముల్లో లంకవాన పాలెం గ్రామం మొత్తం ఉంది. ఎప్పటినుండో ఆ గ్రామంలో ఇళ్ల నిర్మాణాలు చేసుకుంటున్నారు. పంచాయతీ పన్నులు కూడా చెల్లించుకుంటున్నారు. ఇటీవల కాలంగా కొందరు నిర్మాణాలు విషయమై గొడవలు పడి దేవాదాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. దేవాదాయ శాఖ అధికారులు గ్రామ సరిహద్దులను పరిశీలించి ఒక్కొక్కరికి నోటీసులు జారీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ దొరబాబు గ్రామస్తులతో కలిసి ఉప ముఖ్యమంత్రి బూడికి సమస్యను వివరించారు. గ్రామం విషయమై జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఈర్ల అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి పోస్ట్ కార్డు ద్వారా నిరసన

విశాలాంధ్ర - తగరపువలస : చిట్టివలస ప్రాంతీయ ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ దార్ల సంఘం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కి పోస్ట్ కార్డులు ద్వారా తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పెన్షన్ దారులు అందరూ ప్లే కార్డులు పట్టుకుంటూ చిట్టివలస వెల్ఫేర్ సెంటర్ నుండి ర్యాలీగా బయలుదేరి స్థానిక మెయిన్ రోడ్ లో ఉన్న పోస్ట్ ఆఫీస్ కి చేరుకున్నారు పోస్ట్ మాస్టర్ కి వినతి పత్రం సమర్పించి తమ డిమాండ్లు తెలియజేశారు. ప్రధాన నరేంద్ర మోడీ ప్రభుత్వం కనీస పెన్షన్ పెంచుతానని హామీ ఇచ్చారు అది నిలబెట్టుకోవాలి కనీస పెన్షన్ 9000 కు పెంచాలి. డిఎ వర్తింపు చేయాలి అయ్యర్ పెన్షన్ అమలు చేయాలి!పింఛన్దారులకు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలి పెన్షన్ దారులకు వృద్ధులకు రైల్వే చార్జీల్లో 50% రాయితీ ఇవ్వాలి ఈ కార్యక్రమంలో పెన్షన్ దారుల సంఘం గౌరవ అధ్యక్షులు మా ఊరు వీర్రాజు అధ్యక్షులు అల్లు బాబురావు, జనరల్ సెక్రెటరీ మల్లిపురెడ్డి ప్రసాద్, సహాయ కార్యదర్శి దామోదర బాబాజీ, కానూరు రాంబాబు, రంగురేశ్వరరావు, నూలు ఆదినారాయణ, వానపల్లి కాళిదాసు, మోర్ అప్పలరాజు, శ్యామ్, సిఐటియు నాయకులు ఎస్ అప్పలనాయుడు, రవ్వ నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడి

విశాలాంధ్ర - నక్కపల్లి : పెరుగుతున్న విద్యుత్ చార్జీలను నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైఖరుకి ఎండగడుతూ టిడిపి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఉప్మాక సబ్ స్టేషన్ వద్ద మంగళవారం ఆందోళన చేపట్టారు. టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొలిటి బ్యూరో, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆదేశాల మేరకు సభ్యురాలు మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు .రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు వచ్చినప్పటి నుంచి ఎడాపెడా పేద ప్రజలను ఇబ్బందులు గురిచేస్తూ విద్యుత్ చార్జీలు పెంచుతూ వస్తుందని ఇది దారుణం అని మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు .తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, మండలంలోని గుడిచర్ల విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి మెరక ప్రాంతాలకు విద్యుత్ సరఫరా సక్రమంగా జరగట్లేదని అన్నారు. ఈ సమస్యలపై ఏఈ కృష్ణకు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో జిల్లా, మండల, పార్టీ నాయకులు కురం దాసు నూకరాజు, గింజల లక్ష్మణరావు, గోసల చిన్న, తాతారావు, నానేపల్లి రాఘవులు, వైబోయిన రమణ, కొప్పిశెట్టి బుజ్జి, అయినంపూడి అప్పలరాజు లతోపాటు పలువురు చేతుల మీదుగా వినతి పత్రం చేశారు. ఈ కార్యక్రమంలో మీగడ సత్తిబాబు అల్లాడ తాతారావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన పాఠశాలలో అధ్యాపకులను వెంటనే నియమించాలి



విశాలాంధ్ర - వి.ఆర్.పురం : మండలంలో ప్రభుత్వ విద్యాలయాలు గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ప్రభుత్వ కళాశాలలో సరిపడా విద్యార్థులకు అనుగుణంగా అన్ని టీచర్ పోస్టులను అధ్యా పకులను ప్రభుత్వం వెంటనే నియమించాలని ఎంపీపీ కారం లక్ష్మి మండల ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం రేకపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ.గత విద్యా సంవత్సరంలో అన్ని గిరిజన ఆశ్రమం పాఠశాలలో విద్యాలయాల్లో కాలేజీల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను అధ్యాపకులను నియమించకుండా ఉండడంతో ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల ఉత్తీర్ణత పూర్తిస్థాయిలో పడి పోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరంలోనైనా గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యాలయాలు కేజీబీవీలో కాలేజీల్లో ఉపాధ్యాయుల నియామకాలు అధ్యాపకుల నియామకలను వెంటనే చేపట్టి గిరిజన విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆమె డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ఎంపీటీసీ పూనెమ్ ప్రదీప్ కుమార్ సర్పంచులు వెట్టిలక్ష్మి పూనెమ్ సరోజిని కారం బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

అధ్వాన పారిశుధ్యంపై జీవీఎంసీ కమిషనర్ ఆగ్రహం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : పట్నంలో అధ్వాన పారిశుధ్యం పై జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణంలో పర్యటించిన పారిశుధ్య నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధాన రహదారిపై ఉన్న ఆక్రమణలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. అనకాపల్లి ప్రధాన రహదారిని ఆనుకుని అనధికారికంగా ఏర్పాటుచేసిన బడ్డీలు, తోపుడుబండ్లను తొలగించాలని జెడ్సీని ఆదేశించారు. ప్రధాన రహదారి రోడ్డు ఇరువైపులా, మధ్యభాగంలోనూ పారిశుధ్యం పనులు సరిగా నిర్వహించడం లేదని, ఎక్కువగా చెత్త కనిపిస్తుందని, ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, పారిశుధ్య కార్మికులచే ప్రధాన రహదారులను శుభ్రం చేయాలని ఆదేశించారు. రహదారులను శుభ్రం చేసే సమయంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ సరిగా లేనందునే పారిశుధ్య పనులు సరిగా జగ లేదని మండిపడ్డారు. అనంతరం 82వ వార్డు ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న సమ్మర్ కోచింగ్ క్యాంపున్ను వార్డ్ కార్పొరేటర్ మందపాటి సునీతతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో ఏఏ ఆటలో జరుగుతున్నాయి అని ఆరా తీశారు. పిల్లలకు అందించే బ్రేక్ ఫాస్ట్ లో ఏమి ఇస్తున్నారు మెనూను పరిశీలించారు. సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో ప్రథమచికిత్స కు సంబంధించి మెడికల్ క్యాంపులో ఏఏ మందులు ఉన్నాయో పరిశీలించారు. పర్యటనలో జోనల్ కమిషనర్ ఎస్వీ రమణ, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు శానిటరీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రులకే ఆదర్శం : ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

విశాలాంధ్ర - పాయకరావుపేట : దేశంలో ఉన్న ముఖ్యమంత్రులందరికీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదర్శంగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మండలంలోని మాసాహెబ్‌పేట గ్రామంలో రెండవ రోజు కొనసాగింది. ఈసందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు ప్రభుత్వ పథకాలు అమలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. గొల్ల బాబూరావు మాట్లాడుతూ ఇంటింటికి తిరుగు తున్న వైసీపీ నాయకులకుప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలు జరుగుతున్న పథకాలు దేశంలో ఏరాష్ట్రంలో అమలు జరగడం లేదన్నారు. నవరత్నాలు అమలు, వాలంటీర్ల వ్యవస్థపై ఇతర రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు చర్చించు కుంటున్నారని తెలిపారు. ఎపుడు ఎన్నికలు వస్తాయా, మరోసారి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేద్దామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, ఎంపీటీసీ కొంతం నరేష్, ఇసరపు తాతారావు, జగతా శ్రీను, గెద్దమూరి శ్రీనివాసరావు, పన్నీరు బాబ్జి, కేశనకుర్తి సత్తిబాబు, ఎంపీడీఓ సాంబశివరావు, పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా సతీష్ పాల్ రాజ్ వర్ధంతి వేడుకలు



విశాలాంధ్ర - ఎటపాక : సతీష్ పాల్ రాజ్ వర్ధంతి వేడుకలు ఎటపాక మండలం లక్ష్మి దేవీపేటలో డా. పాల్రాజ్ ఇంజినీరింగ్ కళాశాల లో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన కు కళాశాల చైర్మన్ వరలక్ష్మి నివాళులు అరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాన్న సతీష్ పాల్రాజు చాలా మిస్ అవుతున్నాని, ఆయన ఉన్నప్పుడు బాధ్యత తెలియ లేదని, తన జీవితానికి ముందు అడుగు వేయడానికి నాన్న లేకుండా ముందుకు సాగడం ఎలా వెళ్లాలని అర్థం కాలేదన్నారు. ఆయన ఇప్పుడు ఉండుంటే చాలా ధైర్యం ఉండేదాన్నారు. కళాశాల చైర్మన్ బాధ్యతలు చేపట్టి తన ఆశయాలను నెరవేరుస్తానన్నారు.

వెయ్యి కిలోల గంజాయి, బంగారం వెండి వస్తువులు స్వాధీనం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఉమ్మడి విశాఖ జిల్లా సరిహద్దు రాష్ట్రాల నుండి గంజాయిని దిగుమతి చేసుకొని తమిళనాడుకు రవాణా చేస్తున్న ఓ ముఠాను, పలుచోరీలకు పాల్పడిన అంతర్రాష్ట్ర దొంగను, సహకరించిన వారిని పోలీసులు అరెస్టు చేశారు. గంజాయి, బంగారం, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం మధ్యాహ్నం పోలీస్ కమిషనరేట్ లోని ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసుల వివరాలను నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ్ వర్మ వెల్లడించారు. ఒడిస్సా - ఆంధ్ర బోర్డర్ ప్రాంతంలో గంజాయిని కొనుగోలు చేసి చింతపల్లి ప్రాంతం నుండి వ్యాన్ లో తమిళనాడు ప్రాంతానికి అక్రమంగా రవాణా అవుతున్నట్టు పోలీసులకు సమాచారం రావడంతో ఆనందపురం, వేములవలస, ఫ్లై ఓవర్ బ్రిడ్జ్, వై జంక్షన్ వద్ద మంగళవారం ఉదయం పోలీసులు మాటువేసి అటుగా వస్తున్న వ్యాన్ ను తనిఖీలు చేయగా నలభై కేజీలు చొప్పున, 25 బ్యాగుల్లో వెయ్యి కిలోల గంజాయిని పట్టుకున్నామన్నారు. వ్యాన్ ను, గంజాయిని స్వాధీనం చేసుకొని, నిందితులైన సిహెచ్ సూర్యం, అనపర్తి ప్రసాద్, పి.లోవరాజు, వీ.రాజుబాబు, వందల సూరిబాబులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసామన్నారు. ఇక చోరీ కేసులో ఈ నెల 6న ఎన్ఏడి జంక్షన్, వాసవి ప్యారడైజ్ అపార్ట్మెంట్స్ లో నివాసముంటున్న డాక్టర్ బి.ఎస్ సాహిత్య కుటుంబం నిద్రలో ఉండగా తెల్లవారుజామున చోరీ జరిగిందని, ఈ మేరకు క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు అందడంతో రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించగా, తెలంగాణ రిజిస్ట్రేషన్ నెంబర్ గల మోటార్ బైక్ ఆధారంగా చోరీకి పాల్పడింది శివాజీ పాలెం ప్రాంతానికి చెందిన అంతరాష్ట్ర దొంగ షీలా అనిల్ కుమార్ గా గుర్తించి అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. డాక్టర్ సూర్య సాహిత్య ఇంట్లో చోరీ చేసిన 181 గ్రాముల బంగారంతో పాటు, అరకిలో వెండి వస్తువులను స్వాధీనం చేసుకొని, అనిల్ కుమార్ కు సహకరించిన తట్టా లక్ష్మణరావు, రమణి, జి గురుమూర్తిలను కూడా అదుపులోకి తీసుకొని అరెస్టు చేశామన్నారు. అనిల్ కుమార్ పై సుమారు 45 కేసులు ఉన్నాయని, 14 కేసుల్లో శిక్షలు పడ్డాయని సిపి వెల్లడించారు.ఈ కేసుల దర్యాప్తులో చురుగ్గా పనిచేసిన పోలీస్ సిబ్బందిని సీపీ అభినందించి నగదు రివార్డులు అందజేశారు. ఈ సమావేశంలో డిసిపి 1 విద్యాసాగర్ నాయుడు, క్రైమ్ డిసిపి నాగన్న, క్రైమ్ ఎడిసిపి గంగాధరం, సీఐలు కే దుర్గాప్రసాదరావు, డి సూరిబాబు, ఎస్ఐలు డి కాంతారావు, ఎన్ సునీల్ సల్మాన్ బేగ్, నరసింగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు, కరెంటు కోతలపై టీడీపీ నిరసన

విశాలాంధ్ర - ఆనందపురం : మండల తెలుగుదేశం నాయకులు తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ఆనందపురం సబ్ స్టేషన్ ఎదుట తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలియజేశారు. రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు వానపల్లి ముత్యాలరావు మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ వ్యవస్థను చిన్నాభిన్నం చేశారన్నారు. విద్యుత్ చార్జీలతో ప్రజలపై వీర బాదుడు బోధిస్తున్నారని ప్రజలపై మోయలేని విద్యుత్ చార్జీలు, సమయపాలన లేని విద్యుత్ కోతలు విధిస్తున్నారన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ విద్యుత్ సమస్యలపై ఎలక్ట్రికల్ ఏఈ సురేష్‌కు ప్రతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మీసాల సత్యనారాయణ వానపల్లి ముత్యాలరావు సురాల సత్య వరప్రసాదరావు,బంటుబిల్లి అప్పలస్వామి పడాల అప్పలనాయుడు దుక్క రమణ ఎర్ర బంగారు నాయుడు దొంతల కనకరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

అగ్నిప్రమాద బాధితులకు సేవా భారతి వితరణ

విశాలాంధ్ర - చింతూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం లోని బొడ్రాయి గూడెం గ్రామంలో ఆదివారం సంభవించిన అగ్నిప్రమాదంలో మీడియం భద్రమ్మ, పులి కన్నయ్య, పులి బ్రహ్మయ్య లకు చెందిన గృహాలు పూర్తిగా అగ్ని ప్రమాదానికి ఆహుతయ్యాయి. దీంతో సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో బయటపడ్డారు. వారికి మంగళవారం సేవా భారతి డాక్టర్ పి.బి గంగాధర ప్రసాద్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు.

7 సంవత్సరాల బాలికపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తికి 20 ఏళ్ల జైలు శిక్ష

విశాలాంధ్ర - చోడవరం : మండలంలోని బెన్నవోలు గ్రామంలో ఏడు ఏళ్ల బాలికపై జరిగిన అత్యాచారం కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష తో బాటు రూ.5000లు జరిమానా విధిస్తూ విశాఖపట్నం ఫోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడించినట్లు పోలీసులు మంగళవారం స్థానిక మీడియాకు తెలియజేశారు. దీనిపై పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. క్రైం నెం. 141/2022 376 ఏబి ఐపిసి సెక్షన్ 5 (1) (ఎం) ఆర్/డబ్ల్యు 6 ఆఫ్ పాక్సో యాక్ట్ - 2012 ఆఫ్ చోడవరం పి.ఎస్. ప్రకారం 2022 మే లో, 7 సంవత్సరాల వయస్సు గల బెన్నవోలుకు చెందిన బాలిక పై లైంగిక దాడి జరిగినట్లు చోడవరం పోలీసు స్టేషన్ లో కేసు నమోదయిందన్నారు. దీనిపై అనకాపల్లి దిశా పోలీసు స్టేషన్ డి.ఎస్.పి శ్రీ యం.మహేశ్వర రావు దర్యాప్తులో జరిపిన విచారణలో నేరం రుజువైనందున విశాఖలోని ఫోక్సో కేసులను విచారించు ప్రత్యేక న్యాయస్థానంలో విచారణ జరిపి, ఈ నెల 22న వెలువరించిన తీర్పులో నేరస్తుడికి కఠిన కారాగార శిక్ష విధించినట్లు తెలిపారు. బెన్నవోలు గ్రామంలో 2023 మే 8, 9 లలో మధ్యాహ్నం సుమారు 2:00 గంటలప్పుడు నేరం జరిగిందన్నారు. దీనిపై బాలిక తల్లిదండ్రులు 2022 మే 11న రాత్రి చోడవరం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై మే 23%అ% చార్జి షీటు దాఖలు చేశామని, ఈ నెల 22న కోర్టు కేసు నెం:69/2022 తీర్పు వెలువడింది అన్నారు. బాధిత బాలిక స్థానిక ఎం.పీ.యు.పి స్కూలులో రెండవ తరగతి చదువుతున్నదని, వారి కుమార్తెను స్కూలు కు పంపి, తల్లితండ్రులు రోజూ మాదిరే వారిద్దరూ కూలీ పని నిమిత్తం అనకాపల్లి వెళ్ళారాన్నారు. అదే రోజు మధ్యాహ్నం సుమారు 2:00 గంటల సమయంలో, వారి కుమార్తె వారి ఇంటి సమీపంలో రోడ్డు పైన అడుకుంటూ ఉండగా, వారి ఇంటికి ఎదురు ఇంట్లో నివసిస్తున్న కోతల గోపి కృష్ణ అలియాస్ గోపి (17), అమ్మాయిని వారి ఇంటికే తీసుకునివెళ్ళి, ఆమె ఒంటి పైనున్న బట్టలు తొలగించి ఆ బాలిక పై అత్యాచారం చేశాడు అని తెలిపారు. ఆ మరుసటి రోజు అనగా మే 9న తల్లితండ్రులు ఎప్పటిలాగానే కూలి పనికి వెళ్ళగా, సదరు వ్యక్తి ముందు రోజు చేసినట్లుగానే, ఆ బాలికను, సమీపంలో గల కొండ ప్రక్కనే గల, జీడి తోటలోనికి తీసుకుని వెళ్లి మళ్ళీ అదే విధంగా అత్యాచారం చేశాడన్నారు. ఈ విషయాన్ని గమనించిన ఆ బాలిక మేనత్త బాలిక తల్లికి ఫోన్ చేసి పిలిపించి విషయం చెప్పగా, అమ్మాయి తల్లి చోడవరం పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసిందన్నారు. దీని పై వాదోపవాదనలు విన్న న్యాయమూర్తులు, నేరం రుజువైనందున ముద్దాయి కి 20 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష మరియు రు.5,000/- జరిమానా, జరిమానా చెల్లించక పోయినట్లైన, 2 నెలల సాధారణ కారాగార శిక్ష విధించబడుతుందని, తదుపరి ఆర్డర్ అందిన 30 రోజుల్లో బాధితురాలికి రూ.1,00,000/- నష్ట పరిహారం చెల్లించ వలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు. ఈ కేసును అనకాపల్లి దిశా పోలీసు స్టేషన్, డి.ఎస్.పి శ్రీ యం.మహేశ్వర రావు దర్యాప్తు చేయగా, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.కృష్ణ పోక్సో కోర్టు లో కేసును వాదించారు. కోర్టులో కేసు విచారణా ప్రక్రియను జిల్లా ఎస్పీ శ్రీ కె.వి.మురళీ కృష్ణ ఐపీఎస్ పర్యవేక్షనలో ఈ కేసులో దర్యాప్తుకు సహకరించిన వారందిరిని అభినందిచారు.

అధికారుల్లో మొదలైన బదిలీల గుబులు

జీవీఎంసీ , ఇతర శాఖలో అధికారులు పైరవీలు ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఏళ్ల తరబడి ఆదాయం వచ్చే చోటే విధులు నిర్వహించే అధికారులకు బదిలీల గుబులు మొదలైంది. ముఖ్యంగా జీవీఎంసీలో ఇంజనీరింగ్ విభాగంలో పలువురు అధికారులు ఏళ్ల తరబడి విశాఖలోని విధులు నిర్వహిస్తున్నారు. ప్రతి ఏట తమకున్న రాజకీయ సిఫార్సులతో బదిలీలు నిలుపుదల చేసుకుంటూ జీవీఎంసీలోనే కొనసాగుతున్న అధికారులకు ఈసారి బదిలీలు తప్పదని గుబులు మొదలైంది. టౌన్ ప్లానింగ్ లో కొంతమంది అధికారులు, పలువురు జోనల్ కమిషనర్లు తోపాటు వివిధ విభాగాల అధికారులు ఐదేళ్లు విధుల కాలం పూర్తి కావడంతో రాష్ట్ర అధికారుల చుట్టూ బదిలీల జాబితాలో తమ పేరు లేకుండా పైరవీలు మొదలుపెట్టారు. ఎమ్మెల్యేలు, మంత్రుల సిఫార్సులు లేఖలతో ఆరోగ్య సమస్యలు పేరిట విశాఖలోనే కొనసాగేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక కలెక్టరేట్ పరిధిలో కొంతమంది అధికారులు, వివిధ శాఖల్లో ఉన్నతాధికారులకు బదిలీలు గుబులు మొదలైంది. అయితే మరి కొంత మంది అధికారులు ఇతర జిల్లాల నుంచి విశాఖ వచ్చేందుకు వారి కొన్ని రాజకీయ పలుకుబడితో బదిలీలు కోసం తమ ప్రయత్నాలు కూడా ప్రారంభించారు. విద్యాశాఖ, హౌసింగ్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, వాణిజ్య పన్నుల శాఖ, డి ఆర్ డి ఏ, బిసి కార్పొరేషన్, ఎస్సీ కార్పొరేషన్, బిసి వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, ఐ సి డి ఎస్ , డ్వామా, అటవీశాఖ, జిల్లా పరిషత్ , కార్యాలయంలో ఐదేళ్లు నిండిన అధికారుల బదిలీలకు జాబితాలు సిద్ధమైనట్లు తెలుస్తుంది. ఇప్పటికే టీచర్ల బదిలీలపై కసరత్తు ప్రారంభమైంది. అంతర్ జిల్లాల బదిలీల కోసం మరోపక్క వ్యూహాలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. విద్యా శాఖలో ఏళ్లు తరబడి పాతుకుపోయిన సిబ్బందిని కూడా ఇతర ప్రాంతాలకు బదిలీ చేయాలని అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలిలి

తెదేపా మండల అధ్యక్షుడు గొలిసింగి సత్యనారాయణ

విశాలాంధ్ర - కొయ్యూరు : రాష్ట్ర ప్రజలపై పెనువారాన్ని మోపుతూ పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలని తెదేపా మండల అధ్యక్షుడు గొలిసింగి సత్యనారాయణ డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా తెదేపా రాష్ట్ర కమిటీ నిలుపుమేర పాడేరు నియోజకవర్గం తెదేపా ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆదేశాలతో కాకరపాడు సబ్ స్టేషన్ ఎదుట తెదేపా నేతలు నిరసన కార్య క్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూగత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో గిరిజనులు పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ నువ్వు అందజేయగా వైసీపీ ప్రభుత్వం ఆ పథకాన్ని అటకెక్కించి విద్యుత్ చార్జీల పెంపుతో ప్రజలను దోచుకుంటుందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన వ్యవసాయ బోర్లకు నేటికీ కనెక్షన్లు మంజూరు చేయకపోవడం చూస్తే ఈ ప్రభుత్వానికి రైతు సంక్షేమం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతోందని విమర్శించారు. నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతుండగా బస్ చార్జీలు విద్యుత్ ఛార్జీల బాదుడుతో పేద సామాన్య మధ్యతరగతి కుటుంబాలపై పెనుబారం మోపుతోందని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి ప్రజలే గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేత వరహాలు బాబు, ఎస్టీ సెల్ నేత రామ్మూర్తి టీఎన్ఎస్ఎఫ్ నేత సన్యాసిరావు పలువురు మాజీ సర్పంచులు తెదేపా నేతలు అభిమానులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - పెదగంట్యాద : విద్యార్థులలో ఉన్న క్రీడలపై ఆసక్తినీ మరింత పెంచేలా అలాగే ఈ వేసవి సెలవులను సద్వినియోగము చేసుకునేలా బాక్సింగ్ మరియు అథ్లెటిక్స్‌లో వారు నడుపూరు హై స్కూల్ పక్కనున్న గ్రౌండ్ లో ఉచిత శిక్షణా శిబిరం ఏర్పాటు చెయ్యడం జరిగింది.గాజువాక జోనల్ కమీషనర్ సింహాచల చేతుల మీదుగా ప్రారంభించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 75వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు,క్రీడాకారులు ఈ వేసవి శిక్షణా శిబిరాన్ని ఉపయోగించు కొని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని చెప్తూ ఈ రెండు వారాలు క్రీడాకారులకు డైట్‌ను ఉచితముగా అందిస్తున్నకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి, మరియు స్థానిక సచివాలయముల సిబ్బంది, కోచ్లు రాజారావు, వెంకటేష్ రెడ్డి వాకర్స్ పిట్ట గురునాథ్ రెడ్డి నీలాపు అప్పన్న రెడ్డి, బస అప్పలరెడ్డి పాల్గొన్నారు.

గిరిజన పూజారులకు పూజా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర - కొయ్యూరు : ప్రతి గ్రామంలో గల దేవాలయాల్లో నిత్యం ధూప దీపాలు పెట్టేందుకు వీలుగా దాతలు సహకారంతో పూజాసామాగ్రి అందజేస్తున్నట్లు ధార్మిక ఆధ్యాత్మిక సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ తెలిపారు. మండలంలోని చుట్టుబంద గ్రామంలో కొయ్యూరు రాజవొమ్మంగి మండలాల పరిధి పలు గ్రామాలకు చెందిన గిరిజన పూజారులకు ధార్మిక విద్య ధర్మ రక్షకుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో నెలకు సరిపడా పూజా సామాగ్రిని ప్రసాద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ప్రతి గ్రామంలోనూ బడి గుడి ఉండాలని సంకల్పంతో దాతల సహకారంతో సహాయ సహకారాలు అందజేస్తున్నామన్నారు.సత్య విద్యాపీఠం ధానధర్మా చారిటబుల్ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఈ కార్యక్రమాలను నిర్విరామంగా చేపడుతున్నామన్నారు. కొయ్యూరు చింతపల్లి జికెవిడి మండలాల్లో హిందూ సంస్కృతి సాంప్రదాయాలను బోధించే విధంగా పలు రాత్రి బడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎటువంటి ఆదాయ వనరులు లేని 108 దేవాలయాలకు నిత్యం ధూప దీప నైవేద్యాలకు వీలుగా పూజా సామాగ్రిని అందించాలనే సంకల్పంతో దాతల సహకారంతో గత కొన్ని నెలలుగా పూజా సామాగ్రిని అందజేస్తున్నట్లు తెలిపారు. ఆలయాలకు పూజా సామాగ్రి అందజేయాలనుకునే దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబు, హైందవ సైన్యం ప్రతినిధులతో పాటు పలు గ్రామాలకు చెందిన గిరిజన పూజారులు స్థానిక పెద్దలు సత్య విద్యాపీఠం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులు వైయస్సార్ పశు భీమా పథకంలో చేరాలి : అసిస్టెంట్ డైరెక్టర్ బైరాగి

విశాలాంధ్ర - కే కోటపాడు : గ్రామాల్లో రైతులు ఆర్థికంగా నష్ట పోకుండా పశువులకు భీమా చెల్లిస్తే వైయస్సార్ పశు బీమా పథకం ద్వారా నష్టపరిహారం అందుతుందని పశు సంవర్ధక శాఖ ఏడి బైరాగి తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సంకరజాతి ఆవు గేదె ఎద్దు మరణిస్తే 30 వేలు చెల్లిస్తారని అన్నారు. దేశవాళీ ఆవు గేదె ఎద్దు మరణిస్తే 15 వేలు, ఒక గొర్రె లేక మేక, పంది మరణిస్తే 6 వేలు చెల్లిస్తారని అన్నారు. ఒక కుటుంబానికి ఐదు పశువులు , 50 గొర్రెలు లేదా 50 మేకలు ఉంటేనే ఈ భీమా వ ర్తిస్తుందని అన్నారు. పాడి పశువులు కనీసం ఒక ఈత ఈని ఉండాలి . గొర్రెలు మేకలు, పందులకు ఆరు నెలల వయస్సు ఉండాలి. భీమా చేయబడిన పశువుకు తప్పని సరిగా చెవిపోగు వేస్తారు. బిపిఎల్ కు చెందిన కుటుంబాల వారు గేదెకు 384 రూపాయలు చెల్లించాలి. ఇది మూడు సంవత్సరాలకు వర్తిస్తుంది. ఒక గొర్రె లేదా మేకకు సంవత్సరానికి 36 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని అన్నారు. ముఖ్యంగా పశువులు రోడ్డు రైలు ప్రమాదం, రోగాలు పడిన, పాముకాటు , అగ్నిప్రమాదం, వరదలు తదితర వాటికి మాత్రమే బీమా వర్తిస్తుందని స్పష్టం చేశారు.

మార్కెట్ ధర పెంచే నిర్ణయాన్ని విరమించుకోండి

సబ్ రిజిస్టర్ కు మధురవాడ బిల్డర్స్ అసోసియేషన్ వినతి

విశాలాంధ్ర - మధురవాడ : జూన్ 1వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం పెంచుతున్న మార్కెట్ వాల్యూను వెంటనే ఉపసంహరించు కోవాలని, నిర్ణయాన్ని వెనుకకు తీసుకో వాలని, మధురవాడ సబ్ రిజిస్టర్ మోహనరావు కు మధురవాడ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ నక్క శ్రీధర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా నక్కాశ్రీధర్ మాట్లాడుతూ ఇప్పటికే భవననిర్మాణ రంగం కుదేలైందని,నిర్మాణ రంగాన్ని నమ్ముకున్న వారి పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని, ఇలాంటి పరిస్థితుల్లో మార్కెట్ వ్యాల్యూ ని పెంచి నిర్మాణరంగంపై మరింత భారం మోపవద్దని, ప్రభుత్వం నిర్ణయించిన మార్కెట్ వాల్యూను పెంచే ఆలోచనను ఉపసం హరించు కోవాలని కోరారు. కార్యక్రమంలో మధురవాడ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోతిన శివ, కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, కే.రామక్రిష్ణా రావు, ఆర్.వై.కుమార్, అల్లాడ వెంకట్రావు, జి. ఎస్.రెడ్డి. పి,కృష్ణ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణం తగ్గించాలి

విశాలాంధ్ర - చింతపల్లి : పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణం తగ్గించాలి అంటూ చింతపల్లి, లంబసింగి విద్యుత్ సబ్ స్టేషన్ ల ఎదుట ప్రతిపక్ష తెదేపా నాయకులు, కార్యకర్తలు మంగళ వారం ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు.. ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో చింతపల్లి లోను, మండల ఉపాధ్యక్షుడు కిముడు లక్ష్మయ్య ల ఆధ్వర్యంలో లంబసింగిలోనూ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఆ పార్టీ అల్లూరి జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి చల్లంగి. జ్ఞానేశ్వరి చింతపల్లి లోను, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం వివి ప్రసాద్ లంబసింగి లోను ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ ప్లకార్డులు చేత బూని పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాలలో మండల ఉపాధ్యక్షుడు అంద్రాబు లక్ష్మణ్, రీమల ఆనంద్, షేక్ ఖాసిం వలి, వెంకట లక్ష్మీ , స్వర్ణ, మాజీ ఎంపీటీసీ రాంబాబు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రిఫ్రెష్ ఫార్మేట్ తో కోల్గేట్ స్ట్రాంగ్ టీత్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : భారతదేశంలోని ప్రముఖ ఓరల్ కేర్ బ్రాండ్ కోల్గేట్, రిఫ్రెష్ చేసిన ఫార్ములాతో తన ఫ్లాగ్‌షిప్ ఉత్పత్తి కోల్గేట్ స్ట్రాంగ్ టీత్ టూత్‌పేస్ట్‌ని తిరిగి విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. కోల్గేట్‌లో ప్రత్యేకమైన అర్జినైన్ సాంకేతికతతో సమృద్ధిగా ఉన్న ఈ టూత్‌పేస్ట్ కాల్షియం బూస్ట్‌ను అందిస్తుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు, ఈ టూత్‌పేస్ట్ దంతాలకు పోషణను అందిస్తూ, వాటిని 2 రెట్లు దృఢంగా చేస్తుంది. కుటుంబం మొత్తానికి నోటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తుందన్నారు. కోల్గేట్ స్ట్రాంగ్ టీత్ టూత్‌పేస్ట్ తన తాజా క్యాంపెయిన్ "పేస్ట్ మాత్రమే కాదు. ఇది దంతాలకు పోషణ కూడా!" అంటూ దంతాల పోషణ ప్రాముఖ్యతను ఇది తెలియజేస్తుందన్నారు. చక్కెర ఉన్న, ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తరచుగా తీసుకోవడంతో ఎనామిల్ బలహీనపడి, దంతాల నుంచి కాల్షియం కోల్పోతుందనీ, ఈ ప్రక్రియను డీమినరలైజేషన్ అంటారనీ, ఈ ప్రక్రియను అడ్డుకునేందుకు, మన నోటిలోని లాలాజలం సహజమైన కాల్షియాన్ని దంతాల మీద రీమినరలైజేషన్ అని పిలిచే ఒక నిరంతర ప్రక్రియ ద్వారా జమ చేస్తుందనీ కోల్గేట్ స్ట్రాంగ్ టీత్ టూత్‌పేస్ట్‌లో అర్జినైన్ ఉండడంతో మెరుగైన ఫలితాలు అందిస్తుందని తెలిపారు.

ఫైనాన్సింగ్ మోడల్‌తో లియో1 ప్రత్యేక ఫీజు

విశాలాంధ్ర/విశాఖపట్నం : లియో1 ప్రత్యేక ఫీజు ఫైనాన్సింగ్ మోడల్‌తో ఆంధ్రప్రదేశ్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చిందని సంస్థ వ్యవస్థాపకుడు, ఎండీ రోహిత్ గజ్భియే తెలిపారు. తల్లిదండ్రులు, విద్యా సంస్థలు ఆదాయ ప్రవాహంలో అంతరాయాన్ని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు అత్యుత్తమ విద్యను అందించాలని కోరుకుంటున్నప్పటికీ, పెరుగుతున్న ఫీజులు ఆందోళన కలిగించే విషయమన్నారు. విద్యా సంస్థలకు కూడా నిధుల సమస్య ఉందన్నారు. ఇది వారి పని తీరుపై ప్రభావం చూపుతుందన్నారు. ఈ సమస్య నుంచి గట్టెక్కించేందుకే లియో1 భారతదేశం అంతటా జీరో కాస్ట్ జీరో ఇంట్రెస్ట్ ఈఎంఐలో వినూత్నమైన ఫీజు చెల్లింపు నమూనాను ప్రవేశపెట్టిందని తెలిపారు. లియో1 అందించిన ఈ ప్రత్యేకమైన ఫైనాన్సింగ్ మోడల్ అకడమిక్ సెషన్ ప్రారంభంలో వంద శాతం ఫీజును స్వీకరించడానికి విద్య సంస్థలకు అవకాశం ఉందన్నారు. విద్యా సంస్థలు, తల్లిదండ్రుల నుంచి ప్రోత్సాహకరమైన స్పందన లభిస్తోందన్నారు. ఇది మా విస్తరణ ప్రణాళికలను మరింత బలోపేతం చేస్తుందన్నారు.

ఐక్యం పోరాటాల ద్వారానే ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుంటాం

ఎల్.ఐ.సి.ఎ.ఓ.ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి దిలీప్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఐక్య పోరాటాల ద్వారానే ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడు కుంటామని ఈ పోరాటాలకు ప్రజల మద్దతు ఇవ్వాలని ఎల్.ఐ.సి.ఎ.ఓ.ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.జి.దిలీప్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో గత రెండు రోజులుగా ఎల్.ఐ.సి ఏజెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా 6వ మహాసభలు జరుగుతున్న నేపద్యంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా దిలీప్ మాట్లా డుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తోందన్నారు. ఎల్.ఐ.సి పాలసీదారులను, ఉద్యోగులను, ఏజెంట్లును కేంద్రం ప్రభుత్వం సంప్రదించకుండా ఎల్.ఐ.సిని ఐపిఓకి పెట్టడం, ఏజెంట్లును, పాలసీదారులను నష్టపరిచే భీమాసుగం పథకాన్ని తెచ్చిందన్నారు. ఈ పథకం వలన ఎల్.ఐ.సి ఉద్యోగులతో పాటు ఏజెంట్ల వ్యవస్థ కూడా ధ్వంసం అయ్యే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా ఉన్న 33లక్షల మంది ఎల్.ఐ.సి ఏజెంట్లు ఉపాధి దెబ్బతింటోం దన్నారు. ఈ మహాసభలో 19 తీర్మానాలు ప్రవేశపెట్టారని తెలిపారు. అందులో విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ, ఎల్ఐసి ఐపిఓ విధానం రద్దు, భీమాసుగంను రద్దుచేయాలని, ఏజెంట్ల అందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని మహాసభ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఎల్.ఐ.సి, బ్యాంకులు దేశ ఆర్థికవ్యవస్థకు పట్టు కొమ్మలుగా ఉన్నాయన్నారు. ఎల్.ఐ.సి ఐపిఓకు వ్యతిరేకంగా ఇప్పటికే ఉద్యోగులతో పాటు ఏజెంట్స్ అసోసియేషన్ కూడా ఉద్యమించిందన్నారు. కానీ మోడీ ప్రభుత్వం అంబానీ, అధానీకి దేశ సంపదను కట్టబెట్టే ప్రయత్నం దూకుడుగా వ్యవహరిస్తోందన్నారు. భీమా సుగం వలన పాలసీదారులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. అన్ని ఇన్సూరెన్సుల కంపెనీలను ఈ పథకంలో కలపటం వలన ఇవన్నీ స్టాక్‌మార్కెట్‌లో పెట్టి కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే విధానం. ఈ విధానంపై ప్రజా ఉద్యమం చేపడతామన్నారు. ప్రభుత్వం తన వైఖరి మార్చుకునేలా ఉద్యమిస్తామన్నారు. ఈ మీడియా సమావేశంలో మాజీ ఎంపి, ఆలిండియా ఉపాధ్యక్షులు ఎ.వి.బెల్లార్మిని, మాజీ ఎంపి, వర్కింగ్ ప్రెసిడెంట్ డా?ఎ.సంపత్, సౌత్ జోనల్ ప్రధాన కార్యదర్శి పి.ఎల్.నరిసంహరావు, రిసెప్షన్ కమిటీ చైర్మెన్ ఎల్.మంజునాథ్, సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, పబ్లిక్ సెక్టార్ కో ఆర్డినేషన్ కమిటీ కో కన్వీనర్ కె.ఎం.కుమార్ మంగళం తదితరులు పాల్గొన్నారు.

పెంచిన కరెంటు ఛార్జిలు తక్షణమే తగ్గించాలి

విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడించిన తెలుగుదేశం నాయకులు

విశాలాంధ్ర - చోడవరం : పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ చోడవరం మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్. ఎస్.రాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు ఏ.పి.డి.పి.ఈ.సి.ఎల్. చోడవరం అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (వారి కార్యాలయాన్ని మంగళవారం ముట్టడించారు. తీవ్ర నిరసనలు అనంతరం ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం అంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు తో అడుకుంటున్న అధికార పార్టీ సి.ఎం. ప్రజలును మోసం చేస్తున్నారన్నారు. పెంచిన కరెంట్ చార్జీలను తగ్గించాలని, కరెంట్ కోతలను ఆపాలన్నారు. పిపిఏలు అవినీతిమయం అని సౌర, పవన విద్యుత్తు అధిక ధరలకు చంద్రబాబు కొన్నారని, గత ప్రభుత్వం చార్జీలు పెంచి ప్రజల నడ్డివిరిచిందని.ఈ వివరాలన్నీ మీ (ప్రజల) ముందు ఉంచు తున్నానని ఈ చార్జీలన్నీ పూర్తిగా తగ్గించేస్తానని హామీ ఇస్తున్నానని. ప్రమాణస్వీకార సభలో ప్రకటించిన సి.ఎం. జగన్మోహన్ రెడ్డి చార్జీలు తగ్గించకపోగా, విద్యుత్ కోతలకు అదనంగా ఈ మూడున్నర సంవత్సరాలలో 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డివిరచడమే కాకుండా వేలకోట్ల అప్పులు ప్రజల నెత్తిన మోపారు అని తెలిపారు. అనంతరం ఏ.ఈ.కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గునూరు మల్లు నాయుడు, మాజీ జెడ్పిటిసి కనిశెట్టి రాజు, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ వెంకట అప్పారావు, ఎంపీటీసీ చిన్నా, వార్డ్ నెంబర్ సంతోష్, వార్డ్ మెంబర్ శీను, మాజీ వార్డ్ నెంబర్లు, ఎంపీటీసీలు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

78 వార్డులో జరుగుతున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్ జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కూర్మన్న పాలెం : గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 78 వ వార్డులో జరుగుతున్న సమ్మర్ కోచింగ్ క్యాంపును వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు మంగళవారం ప్రారంభించారు. ఉక్కు నగరం లోని స్టేడియం వద్ద వాలీబాల్ కోచింగ్, మహాత్మా గాంధీ పార్క్ వద్ద కరాటే, ఉక్కునగరం త్రిష్ణ గ్రౌండ్స్ లో బాక్సింగ్ శిక్షణను అందిస్తారని దీనిని ఉక్కునగరంలోని క్రీడల పై ఆసక్తి ఉన్న బాల బాలికలు ఉపయోగించుకోవాలని డాక్టర్ బి గంగారం కోరారు. ఈ కోచింగ్ లో క్రీడాకారులకు అల్పాహారం కూడా అందిస్తమని ఆయన అన్నారు. వీటిలో శిక్షణ పొందిన క్రీడాకారులను గుర్తించి వారికి జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో జరిగే పోటీలలో ప్రాధాన్యత ఉంటుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. అలాగే క్రీడలలో క్రీడాకారులుగా గుర్తింపు పొందితే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని కనుక దీనిలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన కోరారు. మే డే సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా రేపు సాయంత్రం 5:30 నుంచి 9:30 వరకు సిడబ్ల్యుసి -1 లో కండక్టర్ ఝాన్సీ తదితర కళాకారులతో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటానికి దోహదపడే విధంగా ప్రజలలో పోరాట స్ఫూర్తిని కలిగించే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని కూడా జయప్రదం చేయాలని దీనిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి జోన్-6 సూపర్నెంట్ రమణ, స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటీ దాస్, సిఐటియు నాయకులు మొహిద్దిన్, రమణమూర్తి తదితరులతో పాటు అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

వైకాపా ప్రభుత్వ ప్రకటనలన్నీ వాస్తవ విరుద్ధం

తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు

విశాలాంధ్ర - చింతపల్లి : అధికార వైకాపా ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలన్నీ వాస్తవ విరుద్ధమని మరో మారు తేటతెల్లమైందని తెదేపా మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు అన్నారు. ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఆంద్రాబు లక్ష్మణ్, సీనియర్ నాయకుడు రామ్మూర్తి లతో కలిసి మంగళవారం ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4 ఏళ్లు పూర్తి కావస్తున్నప్పటికీ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారయిందన్నారు. ఎన్నికల సమయంలో అజెండాలో ఇచ్చిన హామీలన్నీ 98% నెరవేర్చమని గొప్పగా చెప్పుకుంటున్న ఆ పార్టీ నాయకులు మండలంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులకు గడచిన ఏడాదిన్నర కాలంగా గౌరవ వేతనం ఇవ్వలేదంటూ ప్రభుత్వం నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశాన్ని సొంత పార్టీ ప్రజాప్రతినిధులే బహిష్కరించడం వైకాపా ప్రభుత్వ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. బటన్ నొక్కి నగదు జమ చేస్తున్నామని చెప్పుకోవడం మినహా చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. మన్య ప్రాంతంలో సహజ సిద్ధంగా ఉన్న సంపదను కొల్లగొట్టేందుకు, గిరిజనుల మనోభావాలకు వ్యతిరేకంగా హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మించేందుకు, బోయ వాల్మీకులను, బెంతు ఒరియాలను గిరిజన జాబితాలో చేర్చి గిరిజన జాతికి అన్యాయం చేసేందుకు వైకాపా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. సొంత పార్టీ ప్రజా ప్రతినిధులు తిరుగుబాటు బావుట ఎగురవేస్తుంటే 98% హామీలు నెరవేర్చామని పాలకులు ప్రకటించు కోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నవరత్నాల పథకాలు అంటూ ప్రజలను నయవంచనకు గురి చేసిన వైకాపా ప్రభుత్వానికి రాబోవు ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన జోస్యం చెప్పారు.

విద్యుత్ ఛార్జీలు పెంపునకు వ్యేతిరేకంగా టీడీపీ ధర్నా

విశాలాంధ్ర - పాయకరావుపేట : పెంచిన విద్యుత్ ఛార్జిలకు నిరసనగా తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టణంలోని సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యుత్ ఏడిఈకి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీల బిల్లులతో ప్రజలకు షాక్ తగులుతుందని తెలిపారు. పేదలు బతకడమే కష్టం అనుకుంటే పెంచిన నిత్యావరసర వస్తువుల ధరలు, గ్యాస్, పెట్రోల్, విద్యుత్ ఛార్జీల పెంపుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, నిరంతర విద్యుత్ అందజేసిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇప్పటికే 7 పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచారని, అప్రకటిత విద్యుత్ కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. పంట భూముల్లో విద్యుత్ మీటర్లు పెట్టి రైతుల వద్ద అధిక బిల్లులు వసూలు చేస్తున్నారని, దళితులకు ఇస్తామన్న విద్యుత్ రాయితీలు లేవని తెలిపారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, నాణ్యమైన విద్యుత్ నిరంతరం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కంకిపాటి వెంకటేశ్వరరావు, బొంది కాశీవిశ్వనాథ్, మల్లపురెడ్డి రమాకుమారి, చింతకాయల రాంబాబు, లెక్కల గోవిందునాయుడు, పల్లా విలియం, పెదిరెడ్డి నాగ వెంకటరమణ, జూరెడ్డి ప్రసాద్, కురందాసు శివ, గుల్లా నాగరాజు, వేములపూడి అప్పారావు, చిరుకూరి పేర్రాజు, గంపల చినరాజు. కుందూరు కుమార్ పాల్గొన్నారు.

గోపీనాథ్‌ను ఆదివాసీ విభాగం రాష్ట్ర కో కన్వీనర్‌గా నియమించడం పట్ల హర్షం

విశాలాంధ్ర - చింతపల్లి : కాంగ్రెస్ పార్టీ. ఆదివాసీ విభాగం రాష్ట్ర కో కన్వీనర్‌గా వంతల గోపీనాథ్ నియమితులు కావడం హర్షనీయమని ఆ పార్టీ నాయకుడు గెమ్మేలి రామ చందర్ అన్నారు. ఆ పార్టీ నాయకులతో కలిసి మండలంలోని చౌడుపల్లి పంచాయితీ పెండ్లి మామిడి గ్రామం చేరుకున్న ఆయన ఆదివాసీ విభాగం రాష్ట్ర కో కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టి స్వగ్రామమైన పెండ్లి మామిడి చేరుకున్న గోపీనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోపీనాథ్ మాట్లాడుతూ మండలంలోని చిన్న పల్లెటూరులో సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన తన సేవలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ విభాగం రాష్ట్ర కో కన్వీనర్ గా నియమించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మొన్న కర్ణాటకలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయదుందుబి మ్రోగించిన ఉత్సాహంతో పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. 2024 ఎన్నికలలో రాహుల్ గాంధీ నాయకత్వంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తన సేవలను గుర్తించి ఆదివాసీ విభాగానికి రాష్ట్ర కో కన్వీనర్ గా నియమించిన, అదే విధంగా నాకు సన్మాన కార్యక్రమం నిర్వహించిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని, అందరి సహకారం తో రాబోవు ఎన్నికలలో పాడేరు నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, గోపీనాథ్ అభిమానులు పాల్గొన్నారు.

కళా రంగానికి ప్రాధాన్యత ఇస్తున్న ఏయూ

ప్రముఖ నటులు ఆర్. నారాయణ మూర్తి

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆంధ్ర విశ్వ కళాపరిషత్ పేరు సార్ధకమయ్యేలా కళారంగానికి పెద్దపీట వేస్తూ ఏయూ నిలుస్తుందనీ ప్రముఖ సినీ నటుడు, దర్శకుడు ఆర్. నారాయణ మూర్తి అన్నారు. మంగళ వారం ఆంధ్ర విశ్వవిద్యాలయం సందర్శించిన ఆయన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. అనంతరం ఏయూ అభివృద్ధి చేస్తున్న కె.వి గోపాల స్వామి ఆరుబయట రంగస్థలాన్ని సందర్శించారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంను పూర్తిస్థాయిలో ఆధునీకరించి, తీర్చిదిద్దుతున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. కళలకు, నాటక రంగాన్ని పెద్దపీట వేసే విధంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ఆంధ్రవిశ్వకళాపరిషత్ పేరును సార్ధకత తీసుకువచ్చే విధంగా అధికారులు చేస్తున్న కృషిని మనస్ఫూర్తిగా అభినందించారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్లు పాల్గొన్నారు.

కరెంటు చార్జీల పేరుతో పేద ప్రజల నడ్డి విరిచిన వైసిపి ప్రభుత్వం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై కరెంటు చార్జీలు ట్రూ అఫ్ చార్జీలు పేరుతో ఈ నాలుగు సంవత్సరాలలో 9సార్లు విద్యుత్ చార్జీలు పెంచి పేద మధ్యతరగతి ప్రజలు నడ్డి విరిచారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు జగన్ రెడ్డి ప్రభుత్వం పై విలుచుకుపడ్డారు.తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రైవేటు విద్యుత్ సంస్థల దగ్గర అధిక ధరలకు కరెంటు కొనుగోలు చేసి అక్రమాలకు పాల్పడుతున్నారని జగన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ఆరోపణలు చేసి నేడు ముఖ్యమంత్రిగా క్విడ్ ప్రోక్రోలకు ప్రభుత్వం విద్యుత్ సంస్థల్లో వాటి సామర్థ్యం మేరకు ఎందుకు విద్యుత్ ఉత్పత్తి చేయడం లేదు? జగన్ బినామీ ప్రైవేట్ విద్యుత్ సంస్థల వద్ద కమిషన్లకు అధిక రేట్లకు విద్యుత్తు కొనుగోలు చేస్తున్నారని, కమిషనర్ కోసం కృత్రిమ కొరత సృష్టిస్తూ బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు ? 12 వేల కోట్లకు పైగా ఖర్చు చేశారని, అవినాష్ రెడ్డి బినామీ కంపెనీ శిరిడి సాయి ఎలక్ట్రికల్ వద్ద 60 వేల ధర ఉన్న ట్రాన్స్ ఫార్మర్ కు 1.30 లక్షలకు ఎందుకు కొంటున్నారని నాగ జగదీష్ ప్రశ్నించారు. నాసిరకం పరికరాలు వల్లే థర్మల్ ప్లాంట్ లో విద్యుత్ బ్రేక్ డౌన్లు- సాంకేతిక లోపంగా కలరింగ్, కూకట్ పల్లిలో 11 ఎకరాలు హిందూజా నుండి కొట్టేసి క్విడ్ ప్రోకోగా వారికి 2800 కోట్లు జగన్ రెడ్డి ప్రభుత్వం ఇస్తుందని స్మార్ట్ మీటర్లు లో 18000 విలువ గల దాన్ని 30 వేలకు కొనుగోలు చేస్తూ ఖర్చు చేయబోయే 31 వేల కోట్లులో 12 వేల కోట్లు కమిషన్ ను కొట్టేసి, ఈ భారాలను విద్యుత్ వినియోగదారులకు ప్రతి నెల మీటర్ రీడింగ్ తో పాటు అదనపు బారాలు వేస్తున్నారని నాగ జగదీష్ మండిపడ్డారు. చోడవరం నియోజవర్గం ఇంచార్జ్ బత్తుల తాతయ్యబాబు మాట్లాడుతూ సేకి ఒప్పందం ధర మరో 20 వేల కోట్లు భారం వేస్తున్నారని మొత్తంగా విద్యుత్ బాదుడు, అప్పుల బాధలు కలిపి 57,188 కోట్లు విద్యుత్ వినియోగదారుల నుండి వసూలు చేస్తున్నారని తాతయ్య బాబు అన్నారు.ఆంధ్రప్రదేశ్ చరిత్రలో రాష్ట్ర విభజనకు ఏర్పడిన నాటికి 22.5 విద్యుత్ లోటును వంద రోజుల్లో అధికమించి, కోతల లేని 24 గంటలు నాణ్యమైన విద్యుత్ అందించిన ఏకైక ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుకి ఆ ఖ్యాతి దక్కుతుందని, దేశంలోనే మొదటగా, ఆసియాలోనే అతిపెద్ద అల్ట్రా మెగా సోలార్ పవర్ ప్లాంట్ ను కర్నూలు లో స్థాపించిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని తెలిపారు. కోతల లేని కరెంటు ఇవ్వాలని, విద్యుత్ కొనుగోలు అవినీతిపైన విచారణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని, పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని, అవినీతి కోసం పెట్టిన మోటార్లకు మీటర్లను ఉపసంహరించుకోవాలని లేని యెడల తెలుగుదేశం పక్షాన విద్యుత్ కార్యాలయాలను స్తంభింప చేస్తామని నాగ జగదీష్ తాతయ్య బాబు ప్రభుత్వం హెచ్చరించారు.

తన భార్యపై అమానుషంగా, అసభ్యంగా ప్రవర్తించిన ఎస్సైపై చర్యలు తీసుకోవాలి

బిదౌర్జన్యం చేసి కారు, నగదు చోరీ చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేయాలి

స్పందనలో జిల్లా ఎస్పీకి మాజీ సైనికుడు ఫిర్యాదు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : నాపై దాడి చేసి, దౌర్జన్యంగా కారు, నగదు చోరీ చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తే పట్టించుకోకుండా దాడి చేసిన వ్యక్తులకు కొమ్ముకాస్తూ తనపై అమానుషంగా ప్రవర్తించిన కసింకోట ఎస్సై ఆదినారాయణ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ సైనికుడు చల్లపల్లి శ్రీను అప్పారావు సోమవారం స్పందనలో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించి ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గతంలో భారత ప్రభుత్వ డిఫెన్స్ ఆర్మీ లో జనరల్ డ్యూటీ లో పనిచేసి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని ప్రస్తుతం బెంగుళూర్ (ఇండియా) లో ఉన్న క్యూనెట్ కంపెనీలో డిస్ట్రిబ్యూషన్ డెవలప్మెంట్లో గత మూడు సంవత్సరాల నుండి పని చేస్తున్నట్లు తెలిపారు. రాంబిల్లి మండలం, మామిడాడ గ్రామస్తుడు నందవరపు సురేష్ ను టీంలో మెంబర్ గా చేర్చుకోగా, అతడు తన టీంలో కసింకోట మండలం, ఉగ్గినపాలెం కు చెందిన గుంపినబిల్లి కోటేశ్వరావును 2021 ఏప్రిల్ నెలలో జాయిన్ చేసుకున్నాడని తెలిపారు. అతడు కంపెనీకి రూ.3,93,250 చెల్లించగా కంపెనీ అతడు ఆర్డర్ చేసిన వస్తువును అందజేయడం జరిగినది. తర్వాత అతడు కంపెనీకి అప్పటి నుండి పని చేయకుండా ఇప్పుడు తన డబ్బులు తిరిగి ఇవ్వాలని నందవరం సురేష్ ను డిమాండ్ చేస్తున్నాడని తెలిపారు. సురేష్ ను, నన్ను మాట్లాడడానికి గుంపినబిల్లి కోటేశ్వరావు కుటుంబ సభ్యులు తమ ఇంటికి రమ్మంటున్నారని నాకు తెలిపి, తనను నమ్మించి పథకం ప్రకారం టు వీలర్ పై వెళదామంటే, కారులోనే రమ్మని చెప్పడంతో ఈనెల 7న తాను, సురేష్, సురేష్ తండ్రి, నా ఫ్రెండు నలుగురుసాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఉగ్గినపాలెం గ్రామం, కోటేశ్వరరావు ఇంటికి వెళ్లడం జరిగిందన్నారు. అక్కడ తాను కంపెనీ గూర్చి తెలిపి కోటేశ్వరరావు ఇష్టపూర్వకంగా జాయిన్ అయ్యాడని, కంపెనీ ప్రస్తుతం రన్ అవుతున్నదని వివరిస్తుండగా ఒక్కసారి కోటేశ్వరరావు, ఇతని కుటు%శీ%భ సభ్యులు, బంధువులు గుంపినబిల్లి కోటేశ్వరరావు, కలగా నానాజీ, కలగా హరికృష్ణ, బత్తిన అచ్చంనాయుడు, గుంపినబిల్లి రమణ తదితరులు మూకుమ్మడిగా తనపై కర్రలతో దాడి చేసి, కొట్టి, దుర్భాషలాడుతూ జేబులో ఉన్న నా కారు ఏ.పి 39 జీ.జెడ్ 1630 కియా (నల్ల రంగు) తాళాలు గుంజుకుని తీసుకుని, కారులో ముందు భాగం లో ఉన్న డాష్ బోర్డు లో ఉన్న రూ.1,40,000 తీసుకున్నారు. నా కారు, నా డబ్బులు తిరిగి ఇవ్వాలని ఎంత ప్రాధేయపడినా కనికరించకుండా నాపై దాడి చేస్తూ, దుర్భాషలాడుతూ కారు తీసుకున్నట్లు ఎవ్వరికైనా ఫిర్యాదులు చేస్తే చంపుతామని బెదిరించడంతో నేను అక్కడ నుంచి నేను నేరుగా పోలీసు స్టేషన్ వచ్చి రాత్రి సుమారు 8.30 ప్రాంతంలో వ్రాత పూర్వక ఫిర్యాదు ఇవ్వగా, ఎస్సై లేరని ఉదయం రమ్మని సిబ్బంది చెప్పినట్లు తెలిపారు.మరుసటి రోజు ఆరో తేదీన ఎస్.ఐ ఆదినారాయణరెడ్డి స్టేషన్కు వచ్చిన తర్వాత జరిగింది తాను జరిగినది తెలపడం జరిగింది. తరువాత కోటేశ్వరావు వర్గ%శీ% సర్పంచ్ గున్నయ్య నాయుడు తదితరులతో ఎస్.ఐ ఆదినారాయణరెడ్డి మాట్లాడిన తర్వాత నన్ను ఒక్కడినే నా షూ ఇప్పించి గదిలోకి రమ్మని నాపై అకారణముగా వారు ముందు వీడిపై ఫిర్యాదు ఇవ్వండి అని వీడు సంగతి చూస్తానంటూ నోటికి వచ్చినట్లు దుర్భాషలాడుతూ రెండు చెంపలపై కొట్టి బూతులు తిడుతూ ఎవడు సొమ్ము దొబ్బుతావ్, డబ్బులు ఇచ్చే వరకు నీ సంగతి చూస్తారని బెల్ట్ తీసి నా తొడల పైన కొడుతూ 11:30 నుంచి 1:15 నిమిషాలకు ప్రక్క రూంలో పెట్టి గోడ కుర్చీ వేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలిసి గర్భిణీ అయిన నా భార్య మౌనిక అడ్వకేట్ ను తీసుకొని పోలీస్ స్టేషన్కు సాయంత్రం రాగా కంపెనీకి సొమ్ము ఇష్టపూర్వకంగా కోటేశ్వరరావు, సురేష్ కట్టారన్నారు. కోటేశ్వరరావుకు ఎటువంటి సంబంధం లేదని, కట్టిన సొమ్ముకు కోటేశ్వరరావు కు కంపెనీ నుండి వస్తువులు వచ్చాయని ఈ విధంగా నిర్బంధించడం సరికాదని అడ్వకేట్ ఎస్.ఐ ఆదినారాయణరెడ్డి తో తెలపడంతో 7 గంటల ప్రాంతంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వద్దకు ఎస్.ఐ మమ్మల్ని పంపడం జరిగినది. తన పైన చట్ట వ్యతిరేకంగా దాడి చేసి, కారు చోరీ చేసిన అందరిపైనా కేసు నమోదు చేసి, తనపై చట్టవ్యతిరేక%శీ% గాను, అనుచితంగా వ్యవహరించిన ఎస్.ఐ ఆదినారాయణరెడ్డి పై విచారణ చేపట్టి న్యాయం జరిగే వరకు న్యాయ పోరాటం చేస్తామని శ్రీను అప్పారావు, మౌనిక, లోవలక్ష్మి విలేకరులకు తెలిపారు.

కారం సురేష్ పై హత్యా యత్నాన్ని ఖండిస్తున్నాం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : తెలుగుదేశం పార్టీ మంగళవారం అత్యవసర సమావేశంలో మండల అధ్యక్ష కార్యదర్శి: ఆచంట శ్రీనివాస్,బురక కన్నారావు అధ్యక్షతన జెడ్పిటిసి వాళ్ల రంగారెడ్డి మాట్లాడుతూ రంపచోడవరం మండల టీడీపీ అధ్యక్షుడు కారం సురేష్ పై జరిగిన హత్యాయత్నం వైసీపీ పార్టీ వారి పిరికిపంద చర్య అని వారు ఆరోపించారు. ఇటువంటి చర్యలతో ప్రజల్లో హత్యారాజకీయాలు, స్మగ్లింగ్ చేయడం మనుషులను చంపి డోర్ డెలివరీ చేయటం వై.సి.పి పార్టీ కి చెందిన వారికి వెన్నతో పెట్టిన విద్య అంటున్నారు. రంపచోడవరం మండలాధ్యక్షుడు కారం సురేష్ బాబు రాత్రి ఆనక వగలనలా ప్రజాసమస్యలపై ప్రజాక్షేత్రంలో ఉండి పనిచేస్తున్నారని, అది చూసి అధికార వైసీపీ కి సరి వారు జీర్ణించుకోలేక ఇటువంటి దాడులకు ప్రయత్నిస్తుంది అని అన్నారు. వైసీపీ పార్టీ కి దమ్ము ధైర్యం ఉంటే ప్రజల కోసం ప్రజల సమస్యల కోసం అభివృద్ధి చేసి చూపించాలి అంతే గాని మనుషుల పై దాడులు చేయడం కాదని,ఇటువంటి దాడులు మానుకోకపోతే రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుంది అప్పుడు మీ సంగతి ఏంటో చేసి చూపిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ముత్యాల రాంబాబు, మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు, ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వర రెడ్డి, ట్రెజరర్ పెందుర్తి సుదర్శన్ రావు, నియోజకవర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, ఆర్గనైజేషన్ కార్యదర్శి బురక సారయ్య, రేవు సింహాచలం, ముత్యాల శివరామ పాల్గొన్నారు

నిల్వ ఉన్న నాటుసారా ధ్వంసం

విశాలాంధ్ర - ఏటపాక : అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీ ఉత్తరువుల ఆదేశాలు మేరకు చింతూరు ఏఎస్పీ రాహుల్ మీనా , ఏటపాక పోలీస్ సర్కిల్ సీఐ గజేంద్ర కుమార్, ఎస్సై పార్ధ సారధి ఆధ్వర్యంలో ఏటపాక స్టేషన్ పరిధిలో సుమారు 512లీటర్ల నాటు సారా ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో ఏటపాక పోలీస్ సిబ్బంది,వీఆర్వో, మహిళ పోలీసులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - కుర్నపు పాలెం : కుర్నపు పాలెం పాలెం జంక్షన్ లో బైక్ పై వస్తున్న వ్యక్తిని లారీ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందిన ఘటన దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం సాయంత్రం జరిగింది. పోలీసులు అందించిన సమాచారం మేరకు రూలు చెరువు దరిగల యాత పాలానికి చెందిన బొడ్డు ముత్యాల నాయుడు (55) అన్నయ్యకు ఆక్సిజన్ సిలిండర్లను సప్లై చేస్తూ ఉంటాడు. ఈయన రోజులాగే ఆరోజు కూడా తమ పని ముగించుకొని కుర్నపు పాలెం వచ్చేసరికి వెనక నుండి లారీ ఢీకొంటతో అక్కడికక్కడే మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విశాఖలో కేజీహెచ్ తరలించారు.

విద్యుత్ చార్జీలు పెంపునకు నిరసనగా టీడీపీ ధర్నా

విశాలాంధ్ర - దేవరాపల్లి : దేవరాపల్లి మండలం స్థానిక సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ పెంపు, విద్యుత్ కోతలు అనే అంశంపై ధర్నా మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామనాయుడు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంపు వలన విద్యుత్ వినియోగదారుల పై 57,188 కోట్ల రూపాయలు భారం మోపింది, అవినాష్ రెడ్డి బినామీ కంపెనీ షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ వద్ద 60 వేల రూపాయలు ఖరీదు గల ట్రాన్స్ఫార్మర్ కి లక్షా ముప్పై వేల రూపాయలు పెట్టి కొనడం.ఇదే కాక విద్యుత్ చార్జీలు ఇప్పటికి ఏడు సార్లు పెంచడం వలన 17,093 కోట్ల రూ॥లు భారాన్ని సామాన్య ప్రజలు పై మోపడం సరికాదని,వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతి నిత్యావసర సరుకుల ధరలు పెరిగిపోయాయని, రానున్న రోజుల్లో వైస్సార్ సీపీ ప్రభుత్వం దిగిపోతుందని,నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే పేదలకు కష్టాలు పోయి మంచి రోజులు వస్తాయని అన్నారు.రాబోయే అన్నికల్లో మాడుగుల నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ గెలవడం ఖాయం అన్నారు.ఈ కార్యక్రమం లో దేవరాపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్య నారాయణ,చీడికాడ మండల అధ్యక్షులు పోతల చిన్నం నాయుడు, మహేశ్వర నాయుడు, మాజీ ఎం.పి.టి.సి లు, మాజీ సర్పంచ్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, వార్డ్ మెంబర్స్,యువ నాయకులు,27 గ్రామాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వద్దాది : పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ వ్యవసాయ మోటార్ పంపుసెట్లకు మీటర్లు ఏర్పాటు నిలిపి వేయాలని విద్యుత్ కోతలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ వద్దాదిలోని విద్యుత్ సబ్స్టేషన్ వద్ద మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు మంగళవారం నాడు భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంపు ద్వారా ప్రజలపై 57 వేల కోట్ల రూపాయలు భారం వైసిపి ప్రభుత్వం మోపిందని విమర్శించారు .ప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగింపు ఆ రైతులు మెడకు ఉరితాడు లాంటిదని విమర్శించారు వేసవికాలంలో విద్యుత్ కోతలు వల్ల మండలంలోని ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. పెంచిన చార్జీలు వెంటనే తగ్గించాలని స్మార్ట్ మీటర్లు బిగింపు నిలుపుదల చేయాలని వారు ధర్నా చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు కోరాడ రమణ, మాజీ జెడ్పిటిసి కే దామోదర్ రావు, రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షులు కె.లీలావతి, తెలుగు యువత అధ్యక్షుడు కే సత్య నారాయణ, ఎంపీటీసీ కే లక్ష్మి, తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శులు ఆవాల గంగరాజు, పొంనంగి అప్పలనాయుడు, నాయకులు సన్యాసిరావు, శ్రీరామ్మూర్తి, పైల శ్రీను, సుమంత్ నాయుడు పాల్గొన్నారు.

వైభవంగా వేమాంబిక అమ్మవారి పండుగ

విశాలాంధ్ర - యలమంచిలి : మున్సిపాలిటీకి చెందిన పెదపల్లి గ్రామ దేవత శ్రీ వేమాంబిక అమ్మవారి పండుగను ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం నాడు వైభవంగా నిర్వహించారు.తెల్లవారుజామున నుంచే గ్రామ,పరిసర ప్రాంతాల భక్తులు అమ్మవారిని దర్శించుకుని పసుపు, కుంకుమ, చీర,రవికలను సమర్పించి అమ్మవారి ఆశీస్సులు,తీర్థ ప్రసాదాలు పొందారు.గ్రామదేవత శ్రీ వేమాంబిక అమ్మవారి పండగ సందర్భంగా గ్రామస్తులంతా వివిధ ప్రాంతాల్లో ఉన్న తమ బంధువులను,స్నేహితులను, శ్రేయోభిలాషులను పిలుచుకొని ఆనవాయితీగా వస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన డ్యాన్స్ బేబీ డ్యాన్స్,పలు వేషాల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.అమ్మవారిని రాజకీయ పార్టీల ప్రముఖ నాయకులు దర్శించుకున్నారు.

యూకలిప్టస్ చెట్లను అక్రమంగా నరికిన వారిపై చర్యలు చేపట్టాలని

విశాలాంధ్ర - పెదబయలు : అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం కేంద్రంలో గల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో పాఠశాల నిర్మాణం కొరకు1970 కి పూర్వం 9 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది, అప్పట్లో 5, ఎకరాల భూమి పరిధిలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల 50 సంవత్సరాల క్రితం పూర్వం స్కూల్ నిర్మాణం చేపట్టడం జరిగింది, అప్పట్లో నాటించినటువంటి యూకలిప్టస్ చెట్లను, ప్రక్కన ఖాళీగా ఉన్న మూడు ఎకరాల స్థలములో గల ఐదు ఆరు సంవత్సరాల క్రితం సిహెచ్ఎన్ స్కూల్ నిర్మాణం జరిగింది. ఇటీవల కాలమైన తేదీ 21/5/2023 నా జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల యాజమాన్యానికి ఉపాధ్యాయులకు తెలియకుండా మరియు స్కూల్ చైర్మన్కు తెలియకుండా మరియు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వారికి తెలియకుండా అక్రమంగా ప్రక్కనే ఉన్నటువంటి సిహెచ్ఎన్ స్కూల్ యాజమాన్యం మరియు పాఠశాల ప్రధానో పాధ్యాయులు ప్రైవేటు కాంట్రాక్ట్ తో కుమ్మక్కై ఒప్పందలు చేసుకుని, ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్నటువంటి యూకలిప్టస్ 10 చెట్లను. అక్రమంగా నరికేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వారితో మాట్లాడకుండా స్కూల్ చైర్మన్ తో సంప్రదించకుండా అక్రమంగా నరికిన వారిపై క్రిమినల్, శాఖపరమైన చర్యలు తీసుకోవాలని , యూకలిప్టస్ చెట్లకు వచ్చిన ఆదాయాన్ని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి తోడ్పడేలా ఉన్నత స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని, ఈ విషయమై అల్లూరి జిల్లా జిల్లా కలెక్టర్ వారికి స్కూల్ చైర్ పర్సన్ బొండా సన్నిబాబు ఫిర్యాదు చేస్తున్నట్లు పత్రిక ముఖంగా తెలియజేశారు.

తునికాకు కార్మికులకు వెంటనే పేమెంట్లను చెల్లించాలి

విశాలాంధ్ర - వి. ఆర్.పురం : మండలంలోని తునికాకు సేకరిస్తున్న కార్మికులకు వెంటనే పేమెంట్లను చెల్లించాలని సిపిఎం మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది మంగళవారం మండల కేంద్రంలోని పల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనేం సత్యనారాయణ మండల కార్యదర్శి సోయం చినబాబు మాట్లాడుతూ సుమారు 20 రోజుల కు పైగా ఆకు సేకరించిన కార్మికులకు ఇప్పటికీ పేమెంట్లు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు .వెంటనే ఏపి కల్లాల్లో కార్మికులు..ఆకులు సేకరించారో అక్కే కార్మికులందరికీ పేమెంట్లను సక్రమంగా చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా పెద్దమట్టపల్లి నరసింహ పేట వరకు నిర్మాణం కోసం రోడ్డును తవ్వి వదిలేశారని ఈ నేపథ్యంలో సంవత్సరాలు గడిచిన నేటికీ రోడ్డు నిర్మించడంతో గోతులు గోతులుగా ఏర్పడి ఆ రోడ్డులో వెళ్లాలంటేనే గిరిజనులు ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు వెంటనే ప్రభుత్వం ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని పెద్దమట్టపల్లి నర్సింగ్ పేట రోడ్డును నిర్మించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కారం లక్ష్మి నాయకులు కుంజ నాగిరెడ్డి పంకు సత్తిబాబు గుండెపూడి లక్ష్మణరావు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ లోటు భర్తీకి కేంద్రం నిధుల విడుదలపై హర్షం

విశాలాంధ్ర - కొయ్యూరు : రెవెన్యూ లోటుతో ఉన్న ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం నుండి రావాల్సిన ఆర్థిక సాయం పై గత టిడిపి ప్రభుత్వం చేతులెత్తేయగా సీఎం జగన్ ఆ నిధులను తేవడంలో సఫలీకృతం అయ్యారని ఎంపీపీ బడుగు రమేష్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర రెవెన్యూ లోటు భర్తీకి కేంద్రం ఏకంగా 10476 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తరచూ ఢిల్లీ వెళ్లడాన్ని చూసి కేసుల మాఫీ కోసమే సీఎం ఢిల్లీ పర్యటన అంటూ ప్రతిపక్షాలు విమర్శించిన దానికి చెంపపెట్టుగా నిధులు మంజూరు చేయించడం పై సఫలీకృతమైన సీఎం సత్తా ఏంటో ఇప్పటికైనా ప్రతిపక్షాలు గుర్తించి బురదజల్లే ప్రయత్నాలను మానుకోవాలని హితవు పలికారు. కేంద్ర పెద్దలతో తరచూ రాష్ట్ర రెవెన్యూ లోటుపై సీఎం చర్యలు జరపటం వల్లే రాష్ట్ర పరిస్థితి అర్థం చేసుకుని కేంద్ర ప్రభుత్వం రెవెన్యూ లోటు నిధులను విడుదల చేసిందన్నారు. రాష్ట్ర రెవెన్యూ లోటు నిధులు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికైనా పనికిరాని విమర్శలు మాని రాష్ట్ర అభివృద్ధికి జగనన్నకు తోడుగా అందరూ నిలవాలని ఎంపీపీ బడుగు రమేష్ హితవు పలికారు.

దిబ్బపాలెంలో 'గడపగడపకు మన ప్రభుత్వం'



విశాలాంధ్ర - చీడికాడ : మండలంలోని దిబ్బపాలెం గ్రామంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 39 లబ్ధిదారులకు గృహాలుమంజూరు కాగా నిర్మాణం పూర్తయిన 11 గృహాలకు ఉచితంగా కరెంట్ మీటర్లు అందజేస్తున్నామని ఎంపీపీ పాఠశాలలో 26.30 లక్షల అధునికరణ పనులను శిలాఫలకాలు ఆవిష్కరించారు జల్జీవన్ మిషన్ ద్వారా 96లక్షలు మంజూరు చేసామని అన్నారు అర్హతపొంది లబ్ధిపొందని వారి అర్జీలు పరిశీలించి సంక్షేమ పథకాలు అందజేయాలని అధికారులను ఆదేశించారు గ్రామంలో విద్యుత్ డ్రైనేజ్ సిసి రోడ్ల మరమ్మత్తులకు 20 లక్షల మంజూరు చేసినట్టు ఆయన తెలిపారు ఈకార్యక్రమంలో ఎంపీపీ కూరచా జయమ్మ నాయకులు వైకాపా పార్టీ మండల కన్వీనర్ గొల్లవిల్లి రాజబాబు మాజీ సర్పంచ్ దడిశెట్టి రమణ మాజీ ఎంపీటీసీ దొరపు సత్యనారాయణ మండల డీలర్ సంఘం అధ్యక్షులు అప్పారావు పరవాడ రామారావు కొల్లి శ్రీనివాసరావు ఎంపీడీవో జయప్రకాశరావు పంచాయితీ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు

ఆక్రమణలు తొలగించండి : తహశీల్దార్ జైప్రకాష్

విశాలాంధ్ర - పాయకరావుపేట : మెయిన్ రోడ్డు ఆక్రమణలు తొలగించాలని తహశీల్దార్ జైప్రకాష్ కోరారు. మెయిన్ రోడ్డు విస్తరణపై అసిస్టెంట్ కలెక్టర్, నర్సీపట్నం ఆర్డీఓ పర్యవేక్షించి ఆక్రమణలు తొలగించాలని తహశీల్దార్లను ఆదేశించారు. అధికారుల ఆదేశాల మేరకు రోడ్డు విస్తరణ కోసం మార్కింగ్ లు వేశారు. జాతీయ రహదారి వైజంక్షన్ నుండి గౌతమ్ జంక్షన్ వరకు ఆక్రమణ దారుల వద్దకు వెళ్లి ఆక్రమణలను తొలగించాలని కోరుతున్నట్లు తహశీల్దార్ జైప్రకాష్ తెలిపారు.

సర్వసభ్య సమావేశంలో సమస్యలు వెల్లువ

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశంలో మంగళవారం ఎంపీపీ కారం లక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలపై విపులంగా చర్చించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకున్నారు. మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని పదేపదే సమయంలో నానా ఇబ్బందులు పడవలసి వస్తుందని అలాగే కుంట్లలున్న పంచాయతీ గ్రామంలో విద్యుత్ సబ్స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రజా ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

సంక్షేమ పాలనలో ప్రతి గడపలోనూ సంతోషం

పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర - జి.మాడుగుల : ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు, సంక్షేమ సారధి గౌరవ శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో గడపగడపలను సంతోషం వెల్లివిరిస్తోందని పాడేరు శాసనసభ్యులు శ్రీమతి కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి లి అన్నారు. జి.మాడుగుల మండలం గడుతూరు గ్రామ సచివాలయం పరిధిలోని మగతపాలెం, బర్బంగి, గంజి గెడ్డ, పెద్దపొర్లు, వెదురుపల్లి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు శ్రీమతి కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా 259 గడపలను సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. ప్రజలుభాగ్యలక్ష్మి గారికి తెలియజేసినటువంటి సమస్యలను పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులకు ఆయా గ్రామాల్లో ప్రజలు ఘన స్వాగతం పలికారు. శాసనసభ్యులు స్వయంగా తమ గ్రామాలకు విచ్చేసి తమ సమస్యలను తెలుసుకోవడం అనేది చరిత్రలోనే చూడలేదని స్థానికులు చెబుతుండడం ఎంత సంతోషంగా ఉందని సందర్భంగా లిభాగ్యలక్ష్మి గారులి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆశీర్వాదంతో గ్రామ గ్రామాల్లోనూ సమస్యలను తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం వేదిక అయిందని తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధులే స్వయంగా ఇక్కడ వెళ్లి సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్న గొప్ప విషయంగా తెలిపారు. భారతదేశ చరిత్రలోనే ప్రజల చేత ఎన్నుకోబడిన శాసనసభ్యులు స్వయంగా గడపగడపకు తిరిగి సమస్యలను నిర్వహించడం అనేది ఇదివరకు ఎన్నడూ చూడలేదని తెలిపారు. అది కేవలం జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలోనే సాధ్యమైందని లిభాగ్యలక్ష్మి లి చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కే సత్యనారాయణ, సొంతం ఎంపీటీసీ ఆర్ చిన్నారావు, సర్పంచ్ ఎ స్ . కొండబాబు, జి.మాడుగుల మండల ప్రెసిడెంట్ , మండల కన్వీనర్ ఎల్ . కళ్యాణ్,చ మాజీ సర్పంచ్ రాజారావ్, సీనియర్ నాయకులు శంకర్రావు, గృహసారథులు దేవి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఒప్పో, ఎస్ఐజీ భాగస్వామ్యం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా, హైదరాబాద్లోని ఒడియా వలస కార్మికుల జీవితాలను మార్చడానికి ఉద్దేశించిన ఉదాన్ ప్రాజెక్టుకు మద్దతు ఇవ్వడానికి ప్రముఖ గ్లోబల్ స్మార్ట్ డివైజ్ బ్రాండ్ ఒప్పో ఇండియా, టి-సిగ్ (తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్)తో భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఉదాన్ ఈ కార్మికుల ఆరోగ్యం, పోషకాహారం, పిల్లల విద్య, వేతనాలు మరియు జీవన పరిస్థితులతో సహా వారి మొత్తం శ్రేయస్సును మెరుగుపరచడం ద్వారా సాధికారత కల్పించడానికి ప్రయత్నిస్తుంది. ఈ కార్యక్రమానికి స్పాన్సర్గా, ఒప్పో, టి-ఎస్ఐజి %ఆ% ఎయిడ్ ఎట్ యాక్షన్ (ఎఎఇ) తో కలిసి ఆరు నెలల పాటు (అక్టోబర్ 2023 నుండి మార్చి 2024 వరకు) సంగారెడ్డి జిల్లాలో నివసిస్తున్న 2500 మందికి పైగా వలస కార్మికులు మరియు 400 మంది పిల్లల జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేస్తుంది. కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర విధానాన్ని అవలంబిస్తూ, ఒప్పో మరియు టి-ఎస్ఐజి వివిధ స్థాయిల్లో కలిసి పనిచేస్తాయి. ఇటుక బట్టీల గురించి సమాచారం సేకరించడానికి అలాగే కార్మికుల నిర్దిష్ట అవసరాలను గుర్తించడానికి సర్వేలు నిర్వహించడం ఈ ప్రాజెక్టులో ఉంటుంది.ఉదాన్ ప్రాజెక్టులో జిల్లా కలెక్టరేట్, కార్మిక శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పాఠశాల విద్యాశాఖ, ప్రాథమిక ఆరోగ్య శాఖ,పౌరసరఫరాల శాఖ,సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖలు కలిసి పనిచేస్తాయి.

తమ సమస్యలు పరిష్కరించాలంటూ జిసిసి హమాలీల సమ్మె బాట

విశాలాంధ్ర - పెదబయలు : గిరిజన కార్పొరేషన్ ద్వారా రేషన్ బియ్యాన్ని సరఫరా చేసే హమాలీలకు 2022 జనవరి నెలలో పెంచిన ఎగుమతి, దిగుమతికి క్వింటా బస్తాకు 3 రూపాయల చెల్లించాలని మంగళవారం నుండి సమ్మెబాట పట్టారు. 13 నెలలుగా పెంచిన రేట్లు యొక్క ఎరియర్స్ బకాయిలు హమాలీలకు ఇవ్వకుండా రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ మరియు రాష్ట్ర ప్రభుత్వం మొండిగా, హమాలీల పట్ల అత్యంత నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని ఆవేదన చెందారు . తమకు అందవలసిన బకాయిలు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని వాపోయారు. 2022 సంవత్సరం దసరా పండగ సందర్భంగా ప్రతి హమాలీకి మూడు జతలు బట్టలు ఇవ్వాలని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ జీవో విడుదల చేసి,జీవో ప్రకారం బట్టలు నేటికీ హమాలీలకు ఇవ్వలేదన్నారు. ఈ విషయంపై పలు మార్లు అధికారులకు విన్నవించుకున్నప్పటికీ నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. దీనితో హమాలీలంతా గత్యంతరం లేని పరిస్థితుల్లో సమ్మె నోటీసులు ఇచ్చి తమ పనులను బంద్ చేయడమే మార్గం అని నిర్ణయించుకొని సమ్మెకు తెరలేపామన్నారు. ఇప్పటికైనా అధికారులు తమ సమస్యలను పరిష్కరించాలని, బకాయిలను చెల్లించి,ప్రతి హమాలీకి మూడు జతలు బట్టలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నేటినుండి అల్లూరి సీతారామరాజు జిల్లాలో అలాగే విజయనగరం జిసిసి గోడౌన్ పరిధిలో మూడు మండలాల్లో హమాలీలు సమ్మె జరుగుతుందని పేర్కొన్నారు. యూనియన్ అధ్యక్షులు నీలకంఠం, కార్తిక్, జగన్నాథం, కృష్ణ, సత్తి తదితరులు పాల్గొన్నారు.

కథలతో అలరించిన చిన్నారులు

విశాలాంధ్ర - మల్కాపురం : స్థానిక మల్కాపురంలోని గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మంగళవారం చిన్నారులు వివిధ రకాల కథలను చెప్పి అలరించారు. వారు చెప్పిన కథలు ఎంతో ఆలోచింపజేసే చేశాయి. ఈ సమావేశానికి ప్రముఖ రచయిత కె.సత్తిరాజు, ప్రముఖ కార్మిక నాయకులు వి. సత్యానందం, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి నాయకత్వం వహించారు. ముఖ్యంగా అనేక మంది చిన్నారులు బేతాళ కథలను, నీతి కథలను, జంతువులకు సంబంధించిన కథలను చెప్పి అందరిని ఉత్సాహపరిచారు. కొందరు ఇంగ్లీషులో కూడా కథలను చెప్పారు. ఆకి చిన్న వయసులో కథలు చెప్పిన వారిని, ఆటపాటలతో అలరించిన వారిని బహుమతులతో సత్కరించారు. అనంతరం జాతీయ సేవా పథకం సీనియర్ వాలంటీర్ అలేఖ్య శిక్షణలో చిన్నారులు నాట్యాన్ని అభ్యసించారు.ప్రతిరోజు శిబిరంలో ఎదురువుతున్నారు ఈ కార్యక్రమంలో 61 వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధకు మరియు ఆమె అనుచరులకు శిబిరం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. శిబిరంలో పాల్గొన్న వారికి బహుమతులను ఇవ్వడానికి జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై. అనసూయ దేవి ఆర్థికతోడ్పాటు ను అందించారు.